ప్రజాశక్తి
గురువారం 29 ఆగష్టు 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

కష్టజీవుల హక్కుల సాధనే ఎజెండా

- అసమాన త్యాగాలు, వీరోచిత పోరాటాలు
- ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 90 ఏళ్ల ప్రస్థానం
- నేటి నుంచి ఒంగోలులో రాష్ట్రస్థాయి సమావేశాలు
- భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణకు రూపకల్పన

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం నేతలు (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కష్టజీవులు, ఉపాధి కూలీల హక్కులు, చట్టాల సాధనే ఎజెండాగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పనిచేస్తోంది. వ్యవసాయ కార్మిక సంఘం 90 ఏళ్ల ప్రస్థానంలో కార్మిక హక్కుల సాధన కోసం ఎందరో అసమాన త్యాగాలు, విరోచిత పోరాటాలు చేశారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాలు గురు, శుక్రవారాల్లో ఒంగోలు కాపు కళ్యాణ మండపంలో జరగనున్నాయి. ఈ సభలకు రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి 200 మందికి పైగా ప్రతినిధులు హాజరుకానున్నారు. సంఘం జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.విజయరాఘవన్, బి.వెంకట్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. ప్రకాశం జిల్లాలో ▶ 3లో

వైసిపిలో గందరగోళం

- అధిష్టానంపై అసంతృప్తితోనే బాలినేని..
- జిల్లాలో పార్టీని నడిపించేదెవరన్నదే చర్చ
- మొక్కుబడిగానే కొనసాగుతున్న కీలక నేతలు
- వైసిపిలో ఒకేఒక్కడుగా బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేసిన చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఎన్నికల అనంతరం జిల్లా వైపే తొంగి చూడలేదు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి చాలా రోజుల తర్వాత ఒంగోలు వచ్చి రెండు రోజులు మాత్రమే ఉండి.. వెళ్లిపోయారు. ఎన్నికలకు ముందు వరకూ మంత్రులుగా ఉన్న ఇద్దరు నేతల పాత్ర కూడా అంతంత మాత్రంగానే ఉంది. తెలుగుదేశంపై మీడియా సమావేశాల్లో గళం విప్పే గొంతుకలు కూడా మూగబోయాయి. ఎవరూ కనిపించడం లేదు. వైసిపి నేతలు ఎక్కడున్నారన్నదీ చెప్పలేని పరిస్థితి. ఐదేళ్లు చక్రం తిప్పిన నేతలూ ఇప్పుడు నియోజకవర్గాల్లోనే కరువయ్యారు. అన్నీ తామే అనుకున్న నేతలూ పార్టీ కార్యక్రమాల్లో మొక్కుబడిగా ఉన్నారు. పార్టీని నడిపించేదెవరన్నదే ఇప్పుడు చర్చగా మారింది. జిల్లా నాయకత్వంలో కీలకంగా ఐదేళ్ల ఎవరు ఉంటారన్నదీ స్పష్టత లేదు. వెరసి ఈ పరిణామాలన్నీ వైసిపిలో గందరగోళ పరిస్థితులకు దారితీస్తున్నాయి. మరో వైపు ఆ పార్టీ నుంచి రాజీనామాలూ ఆందోళన కలిగిస్తున్నాయి. పార్టీ క్యాడర్‌లో నిస్తేజాన్ని పెంచుతున్నాయి. తాజాగా పోతుల సునీత ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. రాజ్యసభ సభ్యులు మోపిదేవి, బీదా మస్తాన్ కూడా రాజీనామా చేస్తారనే ప్రచారం సోషల్‌మీడియాలో తీవ్రమైంది. ఈ పరిణామాలు పార్టీలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులను తేటతెల్లం చేస్తున్నాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఇద్దరు ఎమ్మెల్యేలు గెలిచారు. వారిద్దరిలో దర్శి నుంచి గెలిచిన బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఒక్కరే ఇప్పుడు వైసిపిలో కనిపిస్తున్నారు. ఆయన ఆటుపోట్లను తట్టుకొని ▶ 3లో

ఎమ్మెల్సీ పదవికి సునీత రాజీనామా

▲ 8లో

వైసిపిని వీడనున్న ఎంపీ మోపిదేవి.?

▲ 8లో



పేపర్ ప్రకటన

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓఎస్ నెం.362/2020

నరాల చెన్నారెడ్డి .... వాది

వర్సెస్

కందుల రామలక్ష్మమ్మ మరియు ముగ్గురు ....ప్రతివాదులు

టు,

1వ ప్రతివాది చిరునామా

కందుల రామలక్ష్మమ్మ భర్త లేట్ రామసుబ్బారెడ్డి,
నివాసం లింగాపురం గ్రామం, కంభం మండలం,
ప్రకాశం జిల్లా.
ప్రస్తుత నివాసం: రామాపురం గ్రామం,
హెచ్/ఓ గుడిమెట్ట, రాచర్ల మండలం,
ప్రకాశం జిల్లా, ఎపి స్టేట్.

పై నెంబరు దావాలోని వాది దావాప్లయింటు పరిహారం రాగోరి మీపై దావా దాఖలు చేసినందున సదరు దావాలో నీవు పై కోర్టు హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనుటకు వాయిదా 30-08-2024వ తేది యున్నది. నీవు వాయిదా రోజు ఉదయం 10:30 ని॥లకు నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుసుకునేది. లేనిచో నీ పరోక్షమందు సదరు దావా విమర్శించి తీర్మానించబడును.

// శ్రీకోర్టు వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు **శ్రీ భూతపాటి ఐజక్**
తేది:20-08-2024 **వాది తరుపు అడ్వకేట్,**
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,ఎపి స్టేట్

మహారాజశ్రీ

మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. 593/2022

గుంటూరు వీరనారాయణ ...... వాది

వర్సెస్

1.నాలి గోపాలకృష్ణ మరియు '8' ఇతరులు ..... ప్రతివాదులు

4వ ప్రతివాదిపై నోటీసు

4వ ప్రతివాదిపై నోటీసు అడ్రసు

బాసాని వెంకటరావు
తండ్రి: మురళి, వయసు: 38 సం॥
డోర్ నెం: 1-730-సి, 10వ వార్డు
విజయటాకీస్ రోడ్డు, మార్కాపురం-523316.

పై నెంబరు గల కేసు వాది ప్రతివాదులపై రిజిష్టర్ దస్తావేజులు రద్దు నిమిత్తం దావా వేసియున్నాడు. అయితే దావాలో కోర్టు వారు పంపిన నోటీసులు నీవు తీసుకొనకుండా కాలాయాపన చేయుచున్నావు. కావున కోర్టు వారు నీకు దావా నోటీసు పేపరు ప్రకటన ద్వారా జారీ అయ్యే లాగున ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున నీవు 24-09-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయముగా లదా వకీలు ద్వారా గానీ హాజరై నీకున్న ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల నీ పరోక్షమున తీర్మానించ బడునని ఖండితముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

జె.ఎస్.ఆర్.కృష్ణశాస్త్రి
వాది తరపు న్యాయవాది,
మార్కాపురం.

NOTICE

IN THE COURT OF THE V ADDL. DIST. JUDGE:: GUNTUR

M.V.O.P.No:256 / 2019

Between:
Vankayalapati Bujjammaie @ Avanthika@Avanthi. ..... Petitioner

And

Andhra Pradesh State Road Corporation Ltd,rep.by it's Managing Director, Vijayawada and Others. .... Respondents

To,
R-4: Smt K.Nagendramma, W/o.Veera Reddy, Gollapalem, Chirala Prakasam Dist.

పై నెంబరు O.P లో యాక్సిడెంటుకు నష్టపరిహారము కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు O.P. లో 4వరెస్పాండెంటు అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వార మీకు తెయజేయమని ది: 23-09-2024కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వార గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమునతీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 23-09-2024

వేముల మల్లికార్జున రావు,
పిటీషనరు తరపు అడ్వకేట్, గుంటూరు.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.ఎస్.నెం:44/2022

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రిప్రజెంటెడ్ బై ఇట్స్ మేనేజర్, పొదిలి ... వాది

వర్సెస్

1.అంకశాల రంగనాయకులు,
2. పోతంశెట్టి పిచ్చయ్య ..ప్రతివాదులు

To,
D1) అంకశాల రంగనాయకులు,
తండ్రి సత్యనారాయణ, D.No.42/1-106,
తూర్పుపాలెం, ఒంగోలు, ప్రకాశం జిల్లా.
D2) పోతంశెట్టి పిచ్చయ్య,
తండ్రి బాల నరసయ్య,
పెద్ద ఉయ్యాలవాడ గ్రామం,
దర్శి మండలం, ప్రకాశం జిల్లా.

నోటీసు

మీలో ఒకటవ వారు వాది బ్యాంకులో రుణము తీసుకొని ఉండగా 2వ వారు షురిటీగా ఉండి మీరు ఇరువురు ఋణము చెల్లించనందున ఋణము వసూలు నిమిత్తం వాది మీపై దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపించినను మీకు చేరనందున పై దావాను తేదీ:11-09-2024నకు వాయిదా వేసిఉన్నారు. కావున సదరు దావాలో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల పైతేదీన ఉదయం గం.10:30 నిమిషములకు మీరు స్వయంగా గాని, లాయర్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరై పై దావాలో మీ అభ్యంతరములు తెలుపు కొనవలెను. లేని యెడల పై దావాను శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

పొదిలి
తేదీ:27-08-2024
వాయిదా తేదీ:11-09-2024 **ఇట్లు**

ఉడుముల లక్ష్మిరెడ్డి, బి.ఏ.బీఎల్,
వాది తరపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్:9440202059.

Dr. Samuel George Institute of Engineering & Technology

Approved By AICTE, New Delhi & Affiliated to JNTUK, KAKINADA.
An ISO 9000 : 2001 Certified Institution

Phone : +918596-200064 (Off)
Mobile : 9618257287, 9849332122
Fax : +918596-223127
Website : www.drsgiet.ac.in
e-mail : sgit.principal@gmail.com
drsgit_35@yahoo.co.in

College Code : 35

SGIET MARKAPUR Since...1997

SPOT ADMISSIONS NOTIFICATION FOR APECET-2024, (LE)

APECET-2024 Qualified and possessing 45% and above for OC and 40% and above for BC/SC/ST/ or who have passed - Diploma/B.Sc Examination with 45% and above for OC, 40% and abve for BC/SC/ST/ and who have not taken admission in any college so far may attend for spot admissions in this college along with all original certificates on 29/08/2024.
Contact: 9440242501.

PRINCIPAL
Dr.SAMUEL GEORGE INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY
MARKAPUR- 523316, Prakasam Dist.

పేపర్ ప్రకటన

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐఏ 787/2020

ఇన్

ఓఎస్ నెం.362/2020

నరాల చెన్నారెడ్డి .... పిటీషనర్/వాది

వర్సెస్

కందుల రామలక్ష్మమ్మ మరియు ముగ్గురు ....రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు,

1వ రెస్పాండెంట్/1వ ప్రతివాది చిరునామా

కందుల రామలక్ష్మమ్మ భర్త లేట్ రామసుబ్బారెడ్డి,
నివాసం లింగాపురం గ్రామం, కంభం మండలం,
ప్రకాశం జిల్లా.
ప్రస్తుత నివాసం: రామాపురం గ్రామం,
హెచ్/ఓ గుడిమెట్ట, రాచర్ల మండలం,
ప్రకాశం జిల్లా, ఎపి స్టేట్.

పై నెంబరు పిటిషనులో పిటిషనరు/వాది ఇంటెరిమ్ ఇంజంక్షన్ పరిహారం కోరుచూ మీపై ఇంటెరిమ్ ఇంజంక్షన్ పిటిషన్ దాఖలు చేసినందున సదరు పిటీషన్‌లో నీవు పై కోర్టు హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనుటకు వాయిదా 30-08-2024వ తేది యున్నది. నీవు వాయిదా రోజు ఉదయం 10:30 ని॥లకు నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుసుకునేది. లేనిచో నీ పరోక్షమందు సదరు పిటీషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// శ్రీకోర్టు వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు **శ్రీ భూతపాటి ఐజక్**
తేది:20-08-2024 **పిటిషనరు/వాది తరుపు అడ్వకేట్,**
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,ఎపి స్టేట్

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA.NO : 841/2010

ఇన్

OS.NO : 25/2008

Between

బొడ్డు సుబ్బారెడ్డి మరియు ఇతరులు ...పిటిషనర్స్

మరియు

కాకుమాని వెంకట సుబ్బారెడ్డి మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్

To
R2) కాకుమాని వెంకట సుబ్బమ్మ
భర్త లేట్ రంగారెడ్డి,
R7) కాకుమాని బిబి బాలసరస్వతి
తండ్రి లెట్ రంగారెడ్డి,
R20) బొడ్డు మస్తానమ్మ భర్త జాలి రెడ్డి
R21) బొడ్డు నందిని తండ్రి జాలి రెడ్డి
R23) బొడ్డు తేజ తండ్రి లేటు రామిరెడ్డి
పై వారందరూ ఆలకూరపాడు గ్రామం, టంగుటూరు మండలం ప్రకాశం జిల్లా వాస్తవ్యులై ఉన్నారు.

పై తెలిపిన కోర్టులో IA No: 690/2022 ను 17వ రెస్పాండెంట్ అయిన బొడ్డు వెంకటరామిరెడ్డి మరణించినందున ఆయన వారసులైన బొడ్డు శ్రీలత మరియు బొడ్డు తేజ అనువారలను22,మరియు 23 రెస్పాండెంట్లుగా చేర్చమని అట్టి వారసులను చేర్చుటలో IA No: 689/2022 అబెట్ మెంట్ ఆర్డర్ ను త్రోసిపుచ్చమని IA No: 688/2022 ను డిలే కన్ డోన్ చేయమని కోరుచూ దాఖలు చేసి ఉన్నారు. అట్టి పిటిషన్ లో మీరు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు అట్టి పిటేషన్ లను కోర్టు వారు డిఫాల్ట్ కింద కొట్టి వేసినందున పిటిషనర్స్ IA No: 1250/2023 ఇన్ IA No 688/2022 ను IA No: 1252/2023 ఇన్ IA No: 690/2022 ను IA No: 1253/2023 ఇన్ IA No : 689/2022 ను నోటీసు నిమిత్తములో మీకు 2,7,20,21,23,ల నోటీసు నిమిత్తం తేదీ 30-09-2024న వాయిదా వేసి ఉన్నారు అట్టి నోటీసులపై పై తెలిపిన కోర్టులో ఉదయం గంటల 10.30 నిమిషాలకు పై తెలుపబడిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా మీ ఏజెంట్ ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల సంజాయిషి తెలుపున వలెను అట్లు కానీ ఎడల మీ పరోక్షంగా కేసు తీర్మానించబడునని తెలియపరచడమైనది

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు
మేకల రామమూర్తి
కె.రామకృష్ణ
అడ్వకేట్స్,ఒంగోలు

ఒంగోలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS NO : 312/2016

Between

మద్దినేని జయలక్ష్మి (డైడ్) వగైరాలు .... వాదులు

మరియు

Dr. ఆలూరి బాస్కర రావు (డైడ్) వగైరాలు ... ప్రతివాదులు

ప్రకటన

To
D4) ఆలూరి ప్రవీణ్ కుమార్
D5) ఆలూరి ప్రశాంత్
S/o లేట్ Dr.భాస్కర రావు,
RTC బస్టాండ్ దగ్గర, కర్నూల్ రోడ్డు,
ఒంగోలు.

పై నంబరు దావా లో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ ముట్టనందున మీ నోటీసు నిమిత్తం వాయిదా తేదీ 12-09-2024 న అయి ఉన్నది తేదీ:12-09-2024న ఉదయం గం. 10.30 నిమిషాలకు మీరు స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గాని పై కోర్టు వారు ఎదుట హాజరు పడి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను లేని యెడల మీ పరోక్షమున కేసు తీర్మానము చేయబడునని రూఢీగా తెలుసుకోగలరు

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 12-09-2024

ఇట్లు
M.గంగాధరరావు
K.శివప్రసాదరావు
వాదుల తరపు న్యాయవాదులు
ఒంగోలు

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA.NO : 841/2010

ఇన్

OS.NO : 25/2008

Between

బొడ్డు సుబ్బారెడ్డి మరియు ఇతరులు ...పిటిషనర్స్

మరియు

కాకుమాని వెంకట సుబ్బారెడ్డి మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్

To
R2) కాకుమాని వెంకట సుబ్బమ్మ
భర్త లేట్ రంగారెడ్డి,
R7) కాకుమాని బిబి బాలసరస్వతి
తండ్రి లెట్ రంగారెడ్డి,
R20) బొడ్డు మస్తానమ్మ భర్త జాలిరెడ్డి
R21) బొడ్డు నందిని తండ్రి జాలి రెడ్డి
పై వారందరూ ఆలకూరపాడు గ్రామం, టంగుటూరు మండలం ప్రకాశం జిల్లా వాస్తవ్యులై ఉన్నారు.

పైనెంబర్ కేసులో 16వ రెస్పాండెంట్ అయిన బొడ్డు జాలిరెడ్డి తన భార్య అయిన మస్తానమ్మ మరియు కుమార్తె అయిన నందినిని తన వారసులుగా వదిలి మరణించినందున వారిని పై కేసు నందు వారసులుగా 16వ రెస్పాండెంట్ కు చేర్చుటకు IA No: 687/2022 ను అబెట్ మెంట్ ఆర్డర్ ను సెట్ ఏ సైడ్ చేయమనిIA No: 686/2022 ను వారసుల పిటిషన్ దాఖలు చేయడంలో ఆలస్యమైనందుకు IA No: 685/2022 దాఖలు చేయగా అట్టి పిటిషన్లను డిఫాల్ట్ కింద కోట్టివేయగా పిటిషనర్స్ అట్టి పిటిషన్స్ రెస్టోర్ చేయమని IA.No:1243/2023 ఇన్ IA No: 685/2022, IA No :1245/2023 ఇన్ IA No: 686/2022,IA No :1246/2023 ఇన్ 687/2022 దాఖలు చేయగా అట్టి పిటిషన్ లపై పై తెలిపిన మీకు 2,7,20,21, నంబర్లు గల రెస్పాండెంట్స్ కు నోటీస్ నిమిత్తం దాఖలు చేయగా అట్టి పిటిషన్లు పై నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టు వారు. ఈ నోటీసు నిమిత్తం తేదీ 30-09-2024 న వాయిదా వేసి ఉన్నారు అట్టి నోటీసులపై పై తెలిపిన కోర్టులోఉదయం గంటల 10.30 నిమిషాలకు పై తెలుపబడిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా మీ ఏజెంట్ ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల సంజాయిషి తెలుపున వలెను అట్లు కానీ ఎడల మీ పరోక్షంగా కేసు తీర్మానించబడునని తెలియపరచడమైనది

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు
మేకల రామమూర్తి
కె.రామకృష్ణ
అడ్వకేట్స్, ఒంగోలు

దావాసమన్లు

IN THE COURT OF THE PRL.DISTRICT JUDGE:: GUNTUR

I.A.No.1635/2023

in

A.S.No. /2023

Between:
Gumma China Venkateswarlu ...Petitioner/Appellant

And

Chimmirala Bhavani .... Respondent/Respondent

To,
Chimmirala Bhavani,W/o.Nageswara Rao,R/o.Kothapeta Village,Vetapalem Mandal, Chirala, Bapatla Dist.,
(Previously Prakasam Dist)

పై నెంబరు పిటీషనులో మీరు రెస్పాండెంటు అయిఉన్నారు. మీకు పైకోర్టు నుండి అనేక పర్యాయములు పిటీషనుసమన్లు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియ జేయమని ది.08-09-2024కు ఈపిటీషనును సదరు కోర్టు వారు వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు అనగా ది. 08-09-2024నఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేనిఎడలశ్రీ కోర్టు వారిచే మీ పరోక్షముగావిచారించి తీర్మానించబడునని యిందుమూలముగా తెలియపరచటమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులప్రకారము //

వాయిదా తేది:08-09-2024

శెట్టిపల్లి సాయిబాబా,
అడ్వకేట్,
పాతగుంటూరు, గుంటూరు,
సెల్:9491663074

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA.NO: 841/2010

ఇన్

OS.NO : 25/2008

Between

బొడ్డు సుబ్బారెడ్డి మరియు ఇతరులు ..పిటిషనర్స్

మరియు

కాకుమాని వెంకట సుబ్బారెడ్డి మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్

To
R2) కాకుమాని వెంకట సుబ్బమ్మ
భర్త లేట్ రంగారెడ్డి,
R7) కాకుమాని బిబి బాలసరస్వతి
తండ్రి లెట్ రంగారెడ్డి,
R20) బొడ్డు మస్తానమ్మ భర్త జాలిరెడ్డి
R21) బొడ్డు నందిని తండ్రి జాలి రెడ్డి
R23) బొడ్డు తేజ తండ్రి లెట్ రామిరెడ్డి
పై వారందరూ ఆలకూరపాడు గ్రామం, టంగుటూరు మండలం ప్రకాశం జిల్లా వాస్తవ్యులై ఉన్నారు.
పైనెంబర్ కేసులో తెలిపిన కేసులో పిటీషనర్లు
IA No : 1254/2023 ఇన్, IA No : 689/2022,
IA No :1248/2023, ఇన్ IA No : 687/2022,
IA No : 1244/2023, ఇన్ IA No : 685/2022 ,
IA No : 1251/2023, ఇన్ IA No : 690/2022,
IA No : 1243/ 2023 ఇన్ IA No : 685/2022,
మరియు IA NO: 1249/2023 ఇన్ IA No : 688/2022,

పై నెంబర్ పిటిషన్ లో మీ నోటీస్ నిమిత్తం కోర్టు వారు నోటీసులు పంపగా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీకు నోటీస్ నిమిత్తం కోర్టు వారు ఈ నోటీసు ఇవ్వమని ఆర్డర్ వేయడమైనది కావున మీకు ఈ నోటీసు అందిన వెంటనే అనగా తేదీ 30-09-2024న ఉదయం గంటల 10.30 నిమిషాలకు పై తెలుపబడిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా మీ ఏజెంట్ ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల సంజాయిషి తెలుపునవలెను అట్లు కానీ ఎడల మీ పరోక్షంగా కేసు తీర్మానించబడునని తెలియపరచడమైనది

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు
మేకల రామమూర్తి
కె.రామకృష్ణ
అడ్వకేట్స్, ఒంగోలు

తిండి లేక.. చదువు సాగక..

- ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అమలు కాని మధ్యాహ్న భోజన పథకం
- విద్యార్థుల ఇక్కట్లు
- కొత్త ప్రభుత్వంపై ఆశలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

గ్రామీణ ప్రాంతాల్లో జూనియర్ కళాశాలలు అందు బాటులో లేకపోవడంతో విద్యార్థులు పట్టణాలకు వచ్చి ఇంటర్ చదువుతున్నారు. ప్రతిరోజూ కళాశాలకు వచ్చి పోతూ ఉంటారు. కళాశాలకు వచ్చేందుకు ఉదయాన్నే ఉరుకులు పరుగులు తప్పడం లేదు. మధ్నాహ్న భోజనానికి మరిన్ని ఇబ్బందులు తప్పడం లేదు. మధ్యాహ్న భోజన వసతి కలగానే మారింది. పాఠశాలల్లో అమలు చేస్తున్న మాదిరిగానే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలన్న డిమాండ్ గత ఐదేళ్లుగా ఉంది.

జిల్లాలో 24 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వీటిలో సుమారు ఎనిమిది వేల మంది విద్యార్థులు చదువు తున్నారు. 2018లో అప్పటి టిడిపి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించింది. 2019లో అధికారం చేపట్టిన ప్రభుత్వం ఆ పథకాన్ని రద్దు చేసింది. నూతనంగా ఏర్పడిన కొత్త కూటమి ప్రభుత్వం మళీల మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తుందని విద్యార్థులు ఆశలో ఎదురు చూస్తున్నారు.

ఇంటికొచ్చేంత వరకూ..

ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉదయం 9 :30 గంటల నుంచి సాయంత్ర 4 గంటల వరకూ కొనసాగుతాయి. కళాశాలలకు వచ్చే విద్యార్థుల్లో కొందరు ఉదయం భోజనం చేసి మధ్యాహ్ననానికి బాక్స్ తీసుకొని వస్తారు. మరికొందరు తమ ఇళ్ల వద్ద భోజనం చేసి వస్తున్నారు. బాక్స్ తెచ్చుకొని విద్యార్థులు కళాశాల ముగిసే వరకూ ఆకలితో అలమటిస్తున్నారు. మధ్యాహ్న భోజనం చేయక ఆకలి తాళలేక అధ్యాపకులు చెప్పే పాఠ్యాంశాలను సక్రమంగా అర్ధం చేసుకోలేక పోతున్నారు. ఎదిగే వయసుకు సరిపడా పోషకాలు అందక బలహీనంగా మారుతున్నారు. ఉదయం వస్తే సాయంత్రం ఇంటికి వెళ్లేంత వరకూ పస్తులు ఉండాల్సి వస్తుందని పలువురు విద్యార్థులు వాపోతున్నారు.

పేద విద్యార్థులకు ప్రయోజనం..

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో చాలా వరకూ పేదవారే. వివిధ గ్రామాల నుంచి వచ్చే విద్యార్థుల్లో కొందరు తమ వెంట బాక్స్ తెచ్చుకుంటున్నారు. మరికొందరు భోజనం తెచ్చుకోకుండా కళాశాలకు హాజరవుతున్నారు. బాక్స్ తెచ్చుకొని విద్యార్థులు సాయంత్రం వరకూ తమ కడుపు మాడ్చుకొని పాఠాలు వింటున్నారు. కొందరు విద్యార్థులు భోజనం చేసే సమయంలో కర్రిపప్పు, సమోసా తిని ఆకలి తీర్చుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలయ్యేలా చర్యలు తీసు కుంటే విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది.ప్రభుత్వ కళాశాలలకు ఆదరణ పెరిగే అవకాశం ఉంది.

కొత్త ప్రభుత్వంపై ఆశలు

దూదేకుల ఆషాబి, ఇంటర్ విద్యార్థి, వై కొత్తపల్లి

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తారని కొత్త ప్రభుత్వంపై ఆశతో ఉన్నాం. గతంలో కూడా టిడిపి ప్రభుత్వమే జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ప్రకటించింది. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ పథకాన్ని రద్దు చేసింది. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

మధ్యాహ్న భోజనం పునరుద్ధరించాలి

చింతగుంట్ల వినోద్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇది వరకు మధ్యాహ్నం భోజనం అందించేవారు. గత ప్రభుత్వం దీన్ని రద్దు చేసింది. జిల్లాలోని చాలా కళాశాలల్లో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఇంటర్ చదువుకుంటున్నారు. వీరికి మధ్యాహ్న భోజనం ఎంతో ఉపయోగపడుతుంది. విద్యార్థుల సంక్షేమం, వారి అభివృద్ధిని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని ఈ పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలి.

మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలి

చేదూరి అఖిల్, ఇంటర్ విద్యార్థి, యర్రగొండపాలెం

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి. ఉదయాన్నే విద్యార్థుల కోసం తల్లిదండ్రులు భోజనం తయారు చేయలేక ఇబ్బందులు పడుతున్నారు. పూట గడవక పనులకు వెళ్లే కుటుంబాల విద్యార్థులకు కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉంటుంది.

విద్యార్థులకు ఉపయోగకరం

కాకి జోసఫ్ ఇంటర్ విద్యార్థి, గోళ్లవిడిపి

10, 15 కిమీ దూరం నుంచి వచ్చే గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉదయాన్నే లంచ్ బాక్స్ సిద్ధం చేసుకొని రావాలంటే చాలా ఇబ్బందికరం. అలాంటి విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేస్తే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. పథకం లేని కారణంగా విద్యార్థులు ఆకలితో అలమటించాల్సి వస్తుంది.

నేటి నుంచి పొగాకు బ్యారెన్లకు రిజిస్ట్రేషన్

ప్రజాశక్తి-కొండపి

2024-25 పంట కాలానికి సంబంధించిన పొగాకు బ్యారెన్ల రిజిస్ట్రేషన్ ఈనెల 28 నుంచి ప్రారంభిస్తున్నట్లు వేలం నిర్వహణాదికారి జి. సునీల్‌కుమార్ తెలిపారు. అక్టోబర్ 24 వరకూ ఎలాంటి అదనపు రుసుము లేకుండా రిజిస్ట్రేషన్లు చేయించుకోవచ్చునని ఆయన తెలిపారు. అక్టోబర్ 25 నుంచి నవంబర్ 8 వరకూ రూ.100 అదనపు రుసుం, నవంబర్ 9 నుంచి 20 వరకూ రూ.400 అదనపు రుసుంతో బ్యారెన్ల రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చునని తెలిపారు. 2024-25 పంటకాలానికి రాష్ట్రంలో 167 మిలియన్ల పొగాకు పంటకు అనుమతించినట్లు ఆయన తెలిపారు. తేలిక నేలలో 56.01 మిలియన్ల కేజీలు, నల్లరేగడి నెలలో 49.26 మిలియన్ల కిలోల పొగాకు అనుమతించినట్లు ఆయన తెలిపారు. దీని ప్రకారం ప్రతి రైతుకు తేలిక నేలలో బ్యారన్‌కు ఎ8.42 సెంట్లు 42.75 కిలోల పొగాకు, నల్లరేగడినేలలో బ్యారెన్‌కు ఎ. 5.55 సెంట్లు, 41.75 కిలోల పొగాకు ఉత్పత్తికి అనుమతి ఉన్నటుల తెలిపారు. పొగాకు బోర్డు అనుమతించిన మేరకు రైతులు పొగాకు పంటను పండించుకోవాలని ఆయన తెలిపారు.

కిలో పొగాకు అత్యధిక ధర రూ.358

కొండపి పొగాకు వేలం కేంద్రానికి జువ్విగుంట, అయ్యవారిపాలెం, తంగెళ్ల, జాళ్లపాలెం, పీరాపురం గ్రామాలకు చెందిన రైతులు 1,201 బేళ్లను బుధవారం అమ్మకానికి తెచ్చారు. అందులో 977 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 224 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర కిలో రూ.358, అత్యల్ప ధర రూ.195, సరాసరి ధర రూ.282.08 పైసలు పలికినట్లు వేలం నిర్వహణాదికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు.

ఉన్నత పాఠశాల సందర్శన

ప్రజాశక్తి-కొండపి

కొండపి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తహశీల్దారు మురళీ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో ముచ్చడించారు. విద్యార్థుల చదువు, మధ్యాహ్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కష్టజీవుల హక్కుల సాధనే ఎజెండా

(మొదటిపేజీ తరువాయి)

24 ఏళ్ల తర్వాత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర స్థాయి సభలు జరుగుతుండటం గమనార్హం. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఉద్యమ ప్రస్థానంపై ప్రత్యేక కథనం..

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాన్ని 1934లో అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య స్వగ్రామం అలగానిపాడులో స్థాపించారు. దున్నే వారికి భూమి దక్కాలని, కనీస వేతనాలకు చట్టం కావాలని, ఆహార భద్రత, సామాజిక న్యాయం సాధించాలని, అంతరానితనం, అవమానాలు, భూస్వాముల దౌర్జన్యాలు అంతరించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు సాగాయి. అటువంటి పోరాటాలలో అనేకమంది నిస్వార్థ ప్రజా నేతలు అసువులు బాయగా, వారి రక్తాన్ని చిందించి హక్కులు, చట్టాలు సాధించారు. సంఘం ఈ 90 ఏళ్ల కాలంలో వ్యవసాయ కార్మిక సంఘం చేసిన పోరాటాల ఫలితంగా అసైన్డ్ భూముల చట్టం, ఆహార భద్రత చట్టం, గ్రామీణ ఉపాధి హామీ చట్టం వంటి అనేక చట్టాలు సాధించబడ్డాయి.

కొత్త ప్రభుత్వంపై ప్రజల ఆశలు

ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వంపై ప్రజలు అనేక ఆశలు పెట్టుకున్నారు. గత ప్రభుత్వం అసైన్డ్ చట్టాన్ని రద్దు చేస్తామన్న నిర్ణయాన్ని తొలగిస్తామని, ఆ ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తామని ఎన్నికలకు ముందుగా చెప్పింది. నేడు డొంక తిరుగుడు మార్గంలో ఆ చట్టాల అమలు కోసం ప్రయత్నాలు ప్రారంభించటం బాధాకరం. ఈ ప్రభుత్వం ప్రకటించిన రెవెన్యూ సదస్సులలో వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలంతా విస్తృతంగా పాల్గొనాలని, భూ సమస్యల పరిష్కార వేదికలుగా ఆ సభలు జరగాలని నాయకులు ఆకాంక్షించారు.

భవిష్యత్తు ఉద్యమాలకు ప్రణాళికలు

ఒంగోలులో జరిగే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాల్లో భూమి, ఉపాధి, కనీస వేతనాలు, సామాజిక న్యాయం, మహిళా సమానత్వం వంటి అనేక సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాలకు ప్రణాళికలు రూపొందించనున్నారు.

24 ఏళ్ల తర్వాత..

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు

ప్రకాశం జిల్లాలో 24 ఏళ్ల తర్వాత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రస్థాయి సభలు జరుగుతున్నాయి. ఈ జిల్లాలో తవనం చెంచయ్య, మాదాల నారాయణస్వామి, గుజ్జుల ఎలమందారెడ్డి, పమిడి కోటయ్య, జక్కా వెంకయ్య లాంటి ఉద్దండులు వ్యవసాయ కార్మికుల ఉద్యమాన్ని నిర్మించారు. వారి అడుగుజాడల్లో ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఈ సమావేశాలు దోహదపడతాయి. 29న ఉదయం 10 గంటలకు జెండా ఆవిష్కరణతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి.

వైసిపిలో గందరగోళం

(మొదటిపేజీ తరువాయి)

ముందుకు సాగుతున్నారు. వైసిపికి విధేయుడిగా నడుస్తున్నారు. వైపాలెం నుంచి గెలిచిన తాటిపర్తి చంద్రశేఖర్ కూడా పెద్దగా జనంలో తిరగడం లేదనే చర్చ ఉంది. సీనియర్ నేత బాలినేని వ్యవహారం తేలాల్సి ఉంది. ఆయన ఇప్పటికీ అధినేత జగన్‌పై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. పార్టీలో ప్రాధాన్యత లేకుండా చేశారనే భావనలో ఉన్నారు. ఆర్థికంగానూ, రాజకీయంగానూ జగన్ తీరు వల్ల నష్టపోయానని బాలినేని తన సన్నిహితుల వద్ద వాపోతున్నారు. ఆయన జనసేనలో చేరతారనే ప్రచారాలు కూడా సాగుతున్నాయి. పార్టీకి, బాలినేనికి మధ్య బాగా దూరం పెరిగింది. ఆయన్ను పిలిచి మాట్లాడతారా? పార్టీలో సముచిత బాధ్యత అప్పగిస్తారా? లేదా? అన్నదీ చూడాలి. బాలినేని ఇలా ఉండటంతో మిగతా నియోజకవర్గాల్లోనూ పోటీచేసిన అభ్యర్థులు కూడా నిరుత్సాహంగా ఉన్నారు. కార్యక్రమాల్లో మొక్కుబడిగా ఉన్నారు. ప్రభుత్వంపై మాట్లాడే సాహసం కూడా చేయలేకపోతున్నారు. ఏం మాట్లాడితే ఏం జరుగుతుందోనన్న భయంలోనూ ఉన్నారు. మరోవైపు ఇసుక, భూముల వ్యవహారాల్లో విచారణలు నడుస్తున్నాయి. ఎక్కడ ఇరికిస్తారోనన్న జంకు కూడా లేకపోలేదు. పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి ఎన్నికల్లో టిక్కెట్టు ఇవ్వకపోవడంపైనా చాలా కాలంగా అసంతృప్తితో ఉన్నారు. ఈ కష్టకాలంలో ఆయన ఎంత మేరకు పార్టీని నడిపిస్తారనేదీ ప్రశ్నార్థకంగానే ఉంది. పార్టీ పగ్గాలు బూచేపల్లికి అప్పగిస్తారనే చర్చ కూడా సాగుతోంది. బాలినేని వ్యవహారంపై ఓ నిర్ణయానికి వచ్చాకే ఈ నిర్ణయం తీసుకుంటారని సమాచారం.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, DARSI

I.P.No. 2/2021

Chilukuri Rami Reddy ...Petitioner

Vs

M/s. Sri Sai Krishna Milk Line, Annavaram and others ...Respondents

To

R1: M/s. Sri Sai Krishna Milk Line, Annavaram Represented by its Managing **Partner Korrapti Srinivasulu S/o. Venkaiah,** R/o Survery No.39/1, Annavaram Village, Rajampalli Panchayath, Darsi Mandal, Prakasam District.

R4: Pothireddy Subba Reddy, S/o. Venkateswara Reddy, Partner of M/s. Sri Sai Krishna Milk Line, R/o. Kothapalli Village, H/o. Rajampalli Village, Darsi Mandal, Prakasam District.

Whereas the above named petitioner has instituted a Creditors Insolvency Petition against you and others for the reliefs mentioned in the petition. The case ins posted to **04.09.2024** for your appearance. Hence you are hereby appear in this Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the petition, on the day of **4th September 2024 at 10.00 A.M.** to answer the petition. Please take notice that in default of your appearance on the before mentioned the petition will be heard in determine in your absence.

By order of the Court

Veresi Ramana Reddy
Advocate for the petitiner,
DARSI, **Cell: 9441275441.**

చిరుద్యోగులపై రాజకీయ వేధింపులు ఆపాలి

- పాలనలో మార్పు తీసుకురండి
- జన రంజకంగా పాలించండి
- ప్రభుత్వ పథకాలు అర్హులందరికి చేర్చండి
- ఉచితం అంటే ధర పెంచడమా?
- మాగాణి సాగుకు నీళ్లివ్వాలని డిమాండ్
- సిపిఎం నాయకురాలు రమాదేవి హితవు

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర నాయకులు డి రమాదేవి

ప్రజాశక్తి - పంగులూరు

'రాష్ట్రంలో ఐదేళ్ల జగన్ పాలన పట్ల విసిగెత్తిన జనం అధికార మార్పు కోరుకున్నారు. నిరంకుశ పాలనకు స్వస్తి పలకాలి అనుకున్నారు. ప్రత్యామ్నాయంగా మిమ్మల్ని, మీ హామీలను నమ్మారు. ప్రజారంజికంగా పాలిస్తారని ప్రజలంతా ఆశించారు. అందుకే వైసిపికి చమర గీతం పాడి టిడిపికి అధికారం అప్పచెప్పారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా, పేద ప్రజలకు అండగా నిలబడి, వారి సమస్యలు పరిష్కరించాల్సిన అధికార పార్టీ చిరు ఉద్యోగులపై ప్రతాపం చూపించడం సరైనది కాదు. ఇది అన్యాయం' అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి రమాదేవి అన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా చిరు ఉద్యోగులను రాజకీయ నాయకులు వేధింపులు గురి చేయటం, ఉన్న కొద్దిపాటి ఉపాధి అవకాశాలను లేకుండా చేయటం సరైన పద్ధతి కాదని అన్నారు. అవకాశం ఉంటే ఇంకా మేలు జరిగేటట్టు చూడాలని హితవు పలికారు. వారి చేత మంచిగా పనిచేయుచుకొని పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. స్థానిక సిపిఎం నాయకులు గుడిపాటి మల్లారెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. జగన్‌పాలనై విసుగెత్తి ప్రజలు తెలుగుదేశంకు అధికారం ఇస్తే గ్రామాల్లో చిరు ఉద్యోగులను తొలగించాలనే ప్రయత్నంలో ఉన్నారని ఆరోపించారు. ఇది సరైన విధానం కాదని అన్నారు. పాలనలో మంచి మార్పులు తీసుకొచ్చి ప్రజలకు ఉపయోగపడే పథకాలను ప్రవేశపెట్టాలని కోరారు. వ్యవసాయం 70శాతం కౌలు రైతుల చేతుల్లోకి వెళ్లిపోయిందని, కౌలు రైతులు లేకపోతే రాష్ట్రంలో వ్యవసాయమే లేదన్నారు. అలాంటి కౌలు రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. కౌలు రైతులకు గ్రామీణ ప్రాంతాల్లో కౌలు గుర్తింపు కార్డు తీసుకోవటమే గగనం అవుతుందని చెప్పారు. ప్రభుత్వం కౌలు వ్యవసాయం చేసే ప్రతి కౌలు రైతును గుర్తించి గుర్తింపు కార్డు ఇచ్చి రాయితీలను సమకూరుస్తామని చెబుతున్నప్పటికీ ఆచరణలో అమలు జరగటం లేదని విమర్శించారు. అధికారులు అనేక అడ్డంకులు సృష్టించి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదని చెప్పారు. కౌలు గుర్తింపు కార్డు ఇవ్వకపోవడం వలన ఈ – క్రాప్ చేయట్లేదని, కౌలు రైతులు భూమి సాగులో ఉన్నప్పటికీ, అక్కడ భూ యజమానులకు ఈ–క్రాప్ చేస్తున్నారని అన్నారు. పంగులూరు ప్రాంతంలో ఎక్కువ శాతం రబీ సీజన్లో వ్యవసాయం ప్రారంభిస్తారని అన్నారు. అప్పటికి కౌలు రైతులందరికీ కౌలు గుర్తింపు కార్డులు ఇచ్చి వారి పేరుతో ఈ – క్రాప్ నమోదు చేయాలని కోరారు. వ్యవసాయ అధికారులు ఈ–క్రాప్ నమోదు వేగవంతం చేయాలని, పంట సాగు చేసిన ప్రతి ఒక్కరికి ఈ– క్రాప్ చేయటం ద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే సౌకర్యాలు అమలయ్యే అవకాశం ఉందని అన్నారు. లేకపోతే రైతాంగం నష్టపోయే ప్రమాదం ఉందని చెప్పారు.

ఇసుక ఉచితం అంటే ఎక్కువ ధరా?

తాము అధికారంలోకి వస్తే ఉచిత ఇసుక పాలసీని అమలు చేస్తామని చెప్పిన తెలుగుదేశం నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంతవరకు ఇసుక విషయంలో ఎలాంటి మార్పులు చేయలేదని రమాదేవి అన్నారు. గతం కంటే ఇప్పుడు ఇసుక ధర భారీగా పెరిగిందని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో ట్రక్కు ఇసుక రూ.4,500లకు వచ్చేదని, ఇప్పుడు అదే ఇసుక రూ.6వేలు పలుకుతుందని అన్నారు. గతంలో ఇసుక ధరను చూసి గగ్గోలు పెట్టి తమ పాలనలో ఉచితంగా ఇసుక ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇతర నాయకులు ప్రజలకు హామీ ఇచ్చారని అన్నారు. అయితే ఆ హామీ మాత్రం ఇప్పుడు అమలు జరగడం లేదన్నారు. ధర పెరిగినా ఇసుక మాత్రం రావడం లేదని అన్నారు. కనీసం ఇసుక ఎక్కడి నుంచి వస్తుందో తెలియక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఇసుక రాకపోవడంతో కార్మికులకు పనులు దొరకక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఉచిత ఇసుక పాలసీని అమలు చేసి ప్రజలకు కావలసినంత ఇసుక ఇవ్వాలని కోరారు. కృష్ణా నదిలో ఈ ఏడాది కావలసినంత నీరు ఉందని, ప్రాజెక్టులన్ని నిండిపోయి వరద నీరు సముద్రం పాలవుతుందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఆరుతడి పంటలకే సాగునీరు ఇస్తామని చెప్పటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఈ ప్రకటనలు చూసి రైతులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు పూర్తిగా నిండిపోయి లక్షలాది క్యూసెక్కుల నీరు సముద్రానికి వదులుతున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మాగాణి సాగుకు సాగునీరు ఇవ్వలేమనటం అవగాహన రాహిత్యమన్నారు. ఈ ఏడాది ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో మాగాణి సాగు పెరిగే అవకాశం ఉందని అన్నారు. మగాణి సాగుకు అవసరమైనన్ని నీటిని ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య, నాయకులు రాయిని వినోద్ బాబు, మండల కార్యదర్శి తలపనేని రామారావు, రాయిని కృష్ణకుమారి, గుడిపాటి మల్లారెడ్డి, పూసపాటి సుబ్బరాజు, పి ఏలియా పాల్గొన్నారు.

ఉచిత కరెంటుకు దరఖాస్తు చేసుకోండి

సమావేశంలో చేనేత కార్మిక సంఘం నాయకులు మురుగుడు సత్యనారాయణ

ప్రజాశక్తి - చీరాల

రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికులు 200 యూనిట్ల కరెంటు ఉచితంగా పొందేందుకు దరఖాస్తులు చేసుకోవాలని ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు మురుగుడు సత్యనారాయణ, దీపాల సత్యనారాయణ, చేతి వృత్తుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పి కొండయ్య కోరారు. స్థానికంగా బుధవారం జరిగిన చేనేత కార్మిక సంఘం సమావేశంలో వాళ్ళు మాట్లాడారు. ఎపి చేనేత కార్మిక సంఘం గత ఎనిమిదేళ్ల నుండి 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇవ్వాలని ఆందోళనలు చేయడం వలన 2018లో అప్పటి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నప్పుడు 100 యూనిట్లకు జిఒ ఇచ్చారని తెలిపారు. ఆ తర్వాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేయలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో 2024లో అధికారంలో వచ్చిన తర్వాత మంత్రి సవిత, ఐటీ మంత్రి నారా లోకేష్‌కు చేనేత సమస్యలపై వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు 200 యూనిట్లకు ఉచిత కరెంటు, చేనేతపై జిఎస్టి రియంబర్స్‌మెంట్ ఇస్తామని ప్రకటించారని అన్నారు. వీటి అమలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రకటించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని చేనేత కార్మికులు అందరూ కరెంట్ ఎఈలతో మాట్లాడి దరఖా స్తులు చేసుకుని ఉచిత కరెంటు పొందాలని కోరారు. రాష్ట్రంలో చేనేత కార్మికులు ఇంటి కరెంటు బిల్, ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్, ఆదాయ ధృవీకరణ, చేనేత గుర్తింపు కార్డు, రెండు ఫోటోలు, ఒక తెల్ల కాగితంలో రిక్వెస్ట్ లెటర్ రాసి విద్యుత్ కార్యాలయంలో ఇవ్వాలని కోరారు. అలా ఇచ్చిన వాళ్లకు మాత్రమే నెలకు 200 యూనిట్ల వరకు కరెంటు బిల్ ఉచితంగా అమలవుతుందని తెలిపారు. చేనేత కార్మికులు అందరూ ప్రభుత్వం ఇచ్చిన ఉచిత కరెంటు సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో చేనేత నాయకులు యర్రం రాధా, ఐవి ప్రసాద్, గద్దె బాబు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదుకోవాలి

సభా వేదికను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకోవాలని, తద్వారా మంచి భవిష్యత్తు లభిస్తుందని ఎంఎల్ఎ ఎంఎం కొండయ్య అన్నారు. మండలంలోని వాడరేవు జెడ్‌పి ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన సభా వేదికను, ప్రాంగణంను స్వామి రామానంద సరస్వతితో కలసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను విద్యార్థు సద్వినియోగం చేసుకొని చదువుల్లో రాణించాలని కోరారు. విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో యువ నాయకులు గౌరీ అమర్నాథ్, అధికారులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రవికిరణ్‌కు ఆలపాటి పరామర్శ

రవికిరణ్ కుటుంబాన్ని పరామర్శించిన రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని జువ్వలపాలెం గ్రామానికి చెందిన ఎల్ఐడిపిఎల్ గ్రూప్ చైర్మన్, విఆర్‌కె చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వేములపల్లి రవికిరణ్ తండ్రి వేములపల్లి తాతారావు రెండు రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్ బుధవారం పరామర్శించారు. కుటుంబం వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన యు సాయికుమార్

లోకేష్ దృష్టికి సిఆర్‌పిల సమస్యలు

ప్రజాశక్తి - పర్చూరు

ఉండవల్లిలోని మంత్రి లోకేష్ దృష్టికి సిఆర్‌పిల సమస్యలు వివరించినట్లు పర్చూరుకు చెందిన సిఆర్‌పి ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఉపాసి సాయికుమార్ తెలిపారు. సమస్యల పరిష్కారానికి లోకేష్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కాప్లెక్స్ అకౌంటబులిటి, టిఎ, మొబైలిటి గ్రాంట్ గత ప్రభుత్వం తీసివేసిందని తెలిపారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం వీటన్నింటినీ అమలు చేసిందని గుర్తు చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని కోరినట్లు తెలిపారు. సిఆర్‌పిల సమస్యలు పరిష్కరించేం దుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని లోకేష్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేసేందుకు తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా, నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. లోకేష్‌ను కలిసిన వారిలో కారంచేడుకు చెందిన గిరి శ్రీనివాస్, మార్టూరుకు చెందిన గద్దె రమేష్, మంగళగిరికి చెందిన బేతపూడి మధు ఉన్నారు.

సర్వే చేస్తున్న వైద్య, ఆరోగ్య సిబ్బంది

గుర్రాల కాలనీలో ఆరోగ్య సర్వే

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని గాజులపాలెం సచివాలయంలో భాగమైన గుర్రాల కాలనీలో బుధవారం ప్రీవియస్ సర్వే నిర్వహించారు. కాలనీలో డాక్టర్ జయసింహ, ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. కాలనీ వాసులకు జ్వరాలు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు తెలిపారు. కాలువల్లో పూడికతీతను శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరెడ్డి, శానిటేషన్ సెక్రటరీస్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

తాగునీటి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నరేంద్రవర్మ

చందోలులో తాగునీటి కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - కర్లపాలెం

మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో చందోలు గ్రామానికి చెందిన షేక్ కాజా ఏర్పాటు చేసిన మంచినీటి వసతి కేంద్రాన్ని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలకు తాగునీటి వసతి కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. తాగునీటి కేంద్రాన్ని ఏర్పాటు చేసిన కాజాను ఆయన అభినందించారు. కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మరోసారి కౌన్సిల్ సమావేశం వాయిదా

- 30వ తేదీకి వాయిదా వేసిన అధికారులు
- అప్పుడూ అనుమానమేనంటున్న కౌన్సిలర్లు
- చైర్మన్ 'చిర్లంచెర్ల'పై వ్యతిరేకతే కారణం ?

మార్కాపురం మున్సిపల్ కార్యాలయం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీలో వైసిపి కౌన్సిలర్లకు మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణతో అంతర్యుద్ధం జరుగుతోంది. చిర్లంచెర్ల ఏకపక్ష ధోరణి అందుకు కారణమని తెలుస్తోంది. గత నెల కౌన్సిల్ సమావేశానికి స్వపక్ష కౌన్సిలర్లు డుమ్మా కొట్టారు. తాజాగా బుధవారం నిర్వహించ తలపెట్టిన కౌన్సిల్ సమావేశానికి మరోసారి కౌన్సిలర్లు హాజరు కాకపోవడంతో వాయిదా వేయక తప్పలేదు. ఈ నెల 30కి కౌన్సిల్ సమావేశాన్ని అధికారులు వాయిదా వేశారు. అప్పుడైనా కౌన్సిల్ సమావేశం జరుగుతుందనేది అనుమానమే.

కమీషన్ల కోసం కాంట్రాక్టర్లు అయినా... కౌన్సిలర్లు అయినా ఒక్కటేనన్న రీతిలో చైర్మన్ చిర్లంచెర్ల వ్యవహరిస్తున్నారని సహచర కౌన్సిలర్లు వైసిపి పెద్దల వద్ద పంచాయితీ పెట్టారు. ఎక్కడ పంచాయతీ పెట్టినా తనకు మాత్రం ముడుపులు ఇవ్వనిదే బిల్లు పాస్ కాదని చైర్మన్ చిర్లంచెర్ల సమాధానం చెబుతున్నట్లు తెలిసింది. వైసిపికి చెందిన కౌన్సిలర్లు తమతమ వార్డుల్లో కొన్ని పనులు చేయించారు. కమీషన్లు ఇచ్చిన వారికి బిల్లులు పెట్టడం... కమీషన్ ఇవ్వని వారికి బిల్లులు నిలిపివేసినట్లు తెలిసింది. కమీషన్ల కక్కుర్తిని కొందరు కౌన్సిలర్లు జీర్ణించుకోలేకున్నారు. తమ మద్దతుతో చైర్మన్ పదవి దక్కించుకుని తమనే ఇబ్బంది పెడతారా అని కొందరు ఆగ్రహంతో ఊగిపోతున్నారు. మెజార్టీ కౌన్సిలర్లు తాడోపేడో తేల్చుకోవాలని నిర్ణయించుకోవడం గమనార్హం. ఇది ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందోనని వైసిపిలో చర్చ సాగుతోంది.

ఒప్పందాన్ని ఉల్లంఘించడమే కారణమా...?

మార్కాపురం మున్సిపాలిటీలో చైర్మన్ పీఠంపై వైసిపిలో ఓ ఒప్పందం కుదిరింది. గత మున్సిపల్ ఎన్నికల సమయంలో వైసిపి తరపున మున్సిపల్ చైర్మన్ రేసులో ఇద్దరు పోటీ పడ్డారు. అందులో చిర్లంచెర్ల బాలమురళీకృష్ణకు ముందుగా అవకాశం దక్కింది. ప్రస్తుతం 4వ వార్డుకు ప్రాతినిధ్యం వహిస్తున్న కౌన్సిలర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గకు చివరలో అవకాశం కల్పించాలని అప్పట్లో నిర్ణయించారు. ముందుగా కుదుర్చుకున్న ఒప్పంద సమయం ఆసన్నమైంది. చిర్లంచెర్ల బాలమురళీ కృష్ణ ఒప్పంద విషయాన్ని ఉల్లంఘించినట్లు తెలిసింది. తాను ఐదేళ్లూ చైర్మన్ పదవిలో కొనసాగుతానని గతంలోనే చిర్లంచెర్ల ప్రకటించుకున్నారు. ఈ ఒప్పందంలో వైసిపి నేత, మాజీ ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి కీలకమయ్యారు. ఆయన చెప్పినా చిర్లంచెర్ల మాట వినడం లేదని, పదవి నుంచి తొలగేది లేదని తేల్చి చెప్పినట్లు తెలిసింది. డాక్టర్ కనకదుర్గ మాత్రం తనకు ఇచ్చిన హామీ సంగతి ఏమిటని కోరినా ఫలితం లేకపోతోంది. చైర్మన్ చిర్లంచెర్ల ముందుగా కుదుర్చుకున్న ఒప్పంద ఉల్లంఘన కూడా కౌన్సిల్ సమావేశాలకు కౌన్సిలర్ల గైర్హాజరు ఓ కారణమని తెలిసింది.

ఈ క్రాప్ నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి-కొండపి

ఖరీఫ్ సీజన్‌లో కంది, మిరప, నువ్వులు, జమాయిల్ తదితర పంటలు సాగు చేసిన రైతులు వచ్చే నెల 10లోపు ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని ఎఒ విజయ్‌కుమార్ తెలిపారు. రైతులు తాము సాగుచేసిన పంటల వివరాలను తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రాల వద్ద వెళ్లి ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని ఆయన తెలిపారు.

వాహన చోదకులు నిబంధనలు పాటించాలి : సిఐ

ప్రజాశక్తి-కొండపి

ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని కొండపి సర్కిల్ సిఐ సోమశేఖర్ తెలిపారు. కొండపిలో బుధవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. సరైన పత్రాలు లేని వాహనదారులను గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించినా, యూనిఫాం, పత్రాలు లేకుండా ఆటోలు నడిపినా, రోడ్లకు అడ్డదిడ్డంగా పార్క్ చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ అంతరాయం కలిటగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రైతు బాంధవుడు 'తాటిపర్తి'

- కోల్ సొసైటీ ఛైర్మన్‌గా విశిష్ట సేవలు
- నేడు ఒంగోలులో సంస్మరణ సభ

తాటిపర్తి సుబ్బారెడ్డి (ఫైల్)

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కొందరు ఇతరుల కోసమే జన్మిస్తారన్నది నానుడి. అలాంటి కోవకు చెందిన వారిలో తాటిపర్తి సుబ్బారెడ్డి ఒకరు. గుంటూరు జిల్లా కోల్ సొసైటీ పేరు చెబితే ముందుగా గుర్తుకు వచ్చేది తాటిపర్తే. తీవ్ర సంక్షోభంలో ఉన్న సొసైటీని గాడిన పెట్టడంలో ఆయన సక్సెస్ అయ్యారు. కోల్ సొసైటీకి కార్పొరేట్ స్థాయి సొబగులు సాధించటంలో సఫలీకృతుడై సొసైటీలో మమేకమయ్యారు. ఇటీవల అనారోగ్యంతో సుబ్బారెడ్డి మరణించారు. కోల్ సొసైటీ ఛైర్మన్‌గా ఆయన చేసిన సేవలపై ప్రత్యేక కథనం...

ఒంగోలు మండలం కొప్పోలు గ్రామంలో రైతు కుటుంబానికి చెందిన తాటిపర్తి చక్రారెడ్డి, సుందరమ్మ దంపతులకు 1947 అక్టోబర్ 8న తాటిపర్తి సుబ్బారెడ్డి జన్మించారు. ఆయన డిగ్రీ వరకు చదువుకున్నారు. రైతు కుటుంబంలో పుట్టిన ఆయన వ్యవసాయంపై పట్టు సాధించారు. యువజన కాంగ్రెస్ రాజకీయాలు, పలు ప్రజాహిత కార్యక్రమాలలో పాల్గొనేవారు. సుబ్బారెడ్డి తండ్రి హయాంలో పొగాకు పంట అధిక విస్తీర్ణంలో సాగైయ్యేది. పొగాకు కాల్చడానికి బొగ్గు కొరత ఉండటంతో సుబ్బారెడ్డి తండ్రి చక్రారెడ్డి 1947వ సంవత్సరంలోనే 'ది గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదారులు- క్యూరర్ల సహకార మార్కెటింగ్ సొసైటీ(కోల్ సొసైటీ)ని స్థాపించారు. అప్పటి గుంటూరు జిల్లా (ఉమ్మడి ప్రకాశం జిల్లా, గుంటూరు) పరిధిలో కొద్ది మంది రైతులతో సంఘం ఏర్పాటు చేసి ఉత్పత్తి దామాషా ప్రకారం బొగ్గును సబ్సిడీ ధరకే పంపిణీ చేసేవారు, వంట చెరుకు వినియోగం వచ్చే వరకూ ఈ ప్రక్రియ కొనసాగింది. కోల్ సొసైటీ పరిపాలనా సౌలభ్యం కోసం ఒంగోలు భాగ్యనగర్‌లోని కోట్లాది విలువైన 240 గదులు(అర ఎకరాకు పైగా) స్థలాన్ని సొసైటీకి చక్రారెడ్డి ఉచితంగా అందించారు.

దశాబ్ద కాలంగా ఛైర్మన్‌గా తాటిపర్తి

తండ్రి చక్రారెడ్డి ఆశయాలకు అనుగుణంగా 2013లో కోల్ సొసైటీ ఛైర్మన్‌గా సుబ్బారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన బాధ్యతలు చేపట్టేనాటికి సంస్థాగత సమస్యలతో సొసైటీ ఆర్థిక ఒడిదుడుకులకు గురైంది. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులతో ఉన్న సాన్నిహిత్యంతో సొసైటీని ఆర్థిక సంక్షోభం నుంచి బయట వేసేందుకు సుబ్బారెడ్డి తీవ్రమైన కృషి చేశారు. తన కుటుంబం కంటే సొసైటీకి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చేవారని పలువురు సభ్యులు అభిప్రాయపడ్డారు. పొగాకు రైతులకు అవసరమైన ఎరువులు సబ్సిడీ ధరలకు పెద్ద ఎత్తున పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ ప్రక్రియ నేటికీ కొనసాగుతూనే ఉంది.

కోల్ సొసైటీకి కార్పొరేట్ సొబగులు

దశాబ్ద కాలంగా కోల్ సొసైటీకి ఛైర్మన్‌గా కొనసాగుతున్న సుబ్బారెడ్డి సొసైటీ స్థలాన్ని అభివృద్ధి చేసేందుకు తలపెట్టారు. సుమారు రూ.10 కోట్ల వ్యయంతో 240 గదుల విస్తీర్ణంలో బహుళ అంతస్తుల ఆధునిక భవనాన్ని నిర్మించారు. టాటా వంటి మల్టీనేషనల్ కంపెనీతో 18 సంవత్సరాల పాటు లీజు ఒప్పందాన్ని సొసైటీకి ఆదాయాన్ని సమకూర్చే శాశ్వత ప్రక్రియకు తెరలేపారు. ప్రస్తుతం ఈ భవనంలో పలు వ్యాపార సంస్థలు కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. సొసైటీ కార్యాలయ కార్యకలాపాలు ఇక్కడ నుంచే కొనసాగుతున్నాయి. ఆయా సంస్థలలో సుమారు 100 మంది ఉపాధి పొందుతున్నారు.

రాజకీయాలలో చురుకైన పాత్ర

తొలి నుంచి కాంగ్రెస్ రాజకీయాల పట్ల ఆకర్షితులైన సుబ్బారెడ్డికి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్యతో సన్నిహిత సంబంధాలున్నాయి. అప్పట్లో సుబ్బారెడ్డి గాంధీనగర్, పులి వెంకట రెడ్డి కాలనీ, వెంకటేశ్వర కాలనీ ఏర్పాటులో కీలక భూమిక పోషించారు. వెంగముక్కపాలెం గ్రామానికి చెందిన పలువురు పేదలకు తనతో పాటు బంధువులకు చెందిన భూమిని ఇళ్ళస్థలాలకు కేటాయించారు. 1983లో ఒంగోలు శాసనసభకు పోటీ చేసిన ఆయన టిడిపి హవాతో ఓటమి అనేక మంది పేద విద్యార్థులను చదివించి ప్రయోజకులను చేసిన చరిత్ర ఆయనదే. గత ఎన్నికలకు ముందు తీవ్ర అస్వస్థతకు గురైన ఆయన ఆగస్టు 13న మృతిచెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన కుమారుడు డాక్టర్ మురళీకృష్ణారెడ్డి గతంలో జిజిహెచ్ ఆర్ఎంఒగా పనిచేశారు. మరో కుమారుడు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా స్థిరపడ్డారు.

నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

విద్యుత్ అమరవీరులకు నివాళి

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక పంగులూరి కృష్ణయ్య భవనంలో విద్యుత్ అమరవీరుల దినోత్సవాన్ని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పూసపాటి వెంకటరావు మాట్లాడుతూ ప్రజలపై భారాలు మోపే విద్యుత్ సంస్కరణలను ప్రజా తిరుగుబాటుతో వెనక్కి కొట్టడమే అమరవీరులకు నిజమైన నివాళి అని తెలిపారు. టిడిపి కూటమి ప్రభుత్వం 25 ఏళ్ల సంస్కరణల వైఫల్యాల అనుభవాన్ని గుర్తించి తమ విధానాలు మార్చుకోవాలన్నారు. విద్యుత్ భారాలు తగ్గించాలని, కార్పోరేట్ల దోపిడీని అరికట్టాలని , సర్దుబాటు ఛార్జీలు తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్మార్టు మీటర్ల ఏర్పాటు ఆపాలని, వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు తొలగించాలని, ఆదాని తదితర కంపెనీలతో చేసుకున్న అడ్డగోలు ఒప్పందాలను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు,కొల్లూరి వెంకటేశ్వర్లు, టి. రామారావు, పులి ఓబులరెడ్డి, సిహెచ్. కొండయ్య పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-మార్కాపురం

వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగుల బదిలీలు తక్షణమే నిలుపుదల చేయాలని ది ఆంధ్రప్రదేశ్ కమర్షియల్ ట్యాక్స్ సర్వీస్ అసోసియేషన్ నెల్లూరు-ప్రకాశం జిల్లాల కార్యదర్శి డి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో ఉద్యోగులు బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో 2.0 ఆర్గనైజేషన్ పేరుతో రాజ్యాంగ వ్యతిరేకంగా రాష్ట్రపతి ఉత్తర్వులకు భిన్నంగా ఉద్యోగుల బదిలీలు జరిగాయని ఆరోపించారు. అదే విధంగా జరిగే బదిలీలను రద్దు చేయాలన్నారు. సిబ్బందిని వారి స్వంత యూనిట్ ఆఫ్ అపాయింట్‌మెంట్ స్థానాలకు బదిలీ చేసి మరలా సర్కిల్ వ్యవస్థను తీసుకురావాలన్నారు. జిఎస్‌టిఒలకు సరైన వర్క్ ఫంక్షన్ ఏర్పాటు చేయాలని, రీజనల్ ఆఫీసులను రద్దు చేయాలని 'పునర్ వ్యవస్థీకరణ' పేరుతో జరిగిన ప్రాంతీయ కార్యాలయాలను రద్దు చేయాలని కోరారు. వికేంద్రీకరణ పేరుతో ఉన్నతాధికారులు రాజ్యాంగ నిబంధనలు తుంగలో తొక్కి వారి వారి స్వప్రయోజనాల కోసం ఆర్డర్ టు సర్వ్ పేరుతో వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగులను బలి చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఉన్నతాధికారులు పన్ను ఎగవేతదారులకు సహకరించినందున ప్రభుత్వ ఖజానాకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు తెలిపారు. అలాంటి వారిపై విచారణ చేపట్టాలన్నారు. నిరసనలో ఆ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

గొల్లపాలెంలో సీసీ రోడ్డు వేస్తున్న దృశ్యం

గొల్లపాలెంలో సిసి రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని గొల్లపాలెంలో పంచాయితీరాజ్ ఇఇ రామకృష్ణ ఆధ్వర్యంలో సీసీ రోడ్ల నిర్మాణాన్ని బుధవారం ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్లు వార్డు సభ్యులు శ్రీకాంత్ తెలిపారు. గతంలో రావూరు రోడ్డు నుంచి గొల్లపాలెం గ్రామంలోకి వెళ్లే సీసీ రోడ్డు దెబ్బతినిందని తెలిపారు. రోడ్డు నిర్మాణంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్మాణం చేయాలని గ్రామస్తులు కోరారు.

గుర్తుతెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పంగులూరు

ప్రమాదంలో మరణించిన మరియదాసు

గుర్తు తెలియని వాహనం ఢీ కొని ఒక వ్యక్తి మరణించిన సంఘటన మంగళవారం అర్ధరాత్రి 11న్నర గంటల సమయంలో మండలంలోని రేణింగవరం ఫ్లై ఓవర్‌పై జరిగింది. ప్రమాదంలో బల్లికురవ మండలం కొనిదేన గ్రామానికి చెందిన జనరాజుపల్లి మరియదాసు (30) మరణించాడు. రేణింగవరం ఎస్ఐ బి వినోద్ బాబు తెలిపిన వివరాల ప్రకారం బల్లికురవ మండలం కొణిదన గ్రామానికి చెందిన జనరాజుపల్లి మరియదాసు, జనరాజుపల్లి నవీన్ మంగళవారం రాత్రి హెచ్‌ఎఫ్ డీలక్స్ బైకుపై ఒంగోలు నుండి మార్టూరు వైపు వెళుతున్నారు. బాగా మద్యం సేవించి బైక్ నడుపుతున్నారని ఎస్ఐ తెలిపారు. మోటార్ బైకు రేణింగవరం ఫ్లైఓవర్ మీదకు వచ్చిన తర్వాత ముందుగా వెళుతున్న లారీని క్రాస్ చేసేందుకు బైకు నడుపుతున్న మరియదాసు ప్రయత్నించాడు. అయితే ముందు వెళుతున్న వాహనం తగిలి బైక్ మీద ఉన్న ఇద్దరు కింద పడ్డారనీ, అదే సమయంలో వెనుక నుండి వస్తున్న గుర్తు తెలియని వాహనం మరియదాసు రెండు కాళ్ళపైగా వెళ్లడంతో బాగా రక్తం కారిపోయిందని తెలిపారు. క్షతగాత్రులను 108 సహాయంతో ఒంగోలు రిమ్స్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ చనిపోయాడని, నవీన్‌కు గాయాలు అయ్యాయని తెలిపారు. రేణింగవరం ఎస్ఐ వినోద్ బాబు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - అద్దంకి

వి లక్ష్మి, ఎం లావణ్య, టి ఖ్యాతి

సమగ్ర హిక్ష ఆధ్వర్యంలో వారధి ఫౌండేషన్ రూపొందించిన జిల్లా స్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీలు బాపట్ల జూనియర్ కళాశాల ఆవరణలో బుధవారం నిర్వహించారు. వక్తృత్వ పోటీలో పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులం 10వ తరగతి విద్యార్థినిలైన వి లక్ష్మి, ఎం లావణ్య, టి ఖ్యాతి ప్రథమ స్థానంలో నిలిచారు. వ్యాస రచన, వక్తృత్వ పోటీల్లో ప్రథమ స్థానాన్ని పొందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తారని సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ అధికారి బి మోజెస్, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్ తెలిపారు. జిసిడిఓ ఎం చారులత, ఐఈడి కో ఆర్డినేటర్ ఎం జ్యోత్స్న న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. సమగ్ర శిక్ష జిల్లా ఎపిసి, డిప్యూటీ కలెక్టర్ సిహెచ్ లక్ష్మీ కుమారి, డిఇఒ జి వెంకటేశ్వర్లు అభినందించారు.

ఎండుతున్న పైర్లకు సాగర్‌నీటితో ఊరట

ప్రజాశక్తి - ఇంకొల్లు

మొక్కజొన్నకు ట్రాక్టర్‌తో నీళ్లు పెడుతున్న దృశ్యం

ఖరీఫ్ పంటగా సాగు చేసిన వివిధ రకాల పైర్లు వర్షాభావంతో రోజురోజుకు వడలి పోతున్నాయి. ఎండు ముఖం పట్టాయి. దీంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. పంటలను కాపాడుకునేందుకు గత మూడు రోజులుగా రైతులు ఆయిల్ ఇంజన్లతో నీళ్లు పెడుతున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో మొక్కజొన్న పంటకు నీటితడులు ఇస్తున్నారు. నాగండ్ల, ఇడుపులపాడు, సూదివారిపాలెం, కారంచేడు మండలంలోని దగ్గుబాడు, నాయుడువారిపాలెం, హనుమోజిపాలెం, గొల్లపాలెం గ్రామా ల్లో అందుబాటులోని పొలాల్లో ఉన్న చెరువులు, వాగులు, కు%శీ%టల నుంచి మొక్కజొన్నకు నీరు పెడుతున్నారు. పశుగ్రాసమైన జొన్న పంటకు కూడా నీరు పెడుతున్నారు. దీనికి తోడు గత రెండు రోజులుగా సాగర్ కాలువ నీరు కోటపాడు మేజర్ కింద ఇంకొల్లుకు మైనరు రావడంటంతో అ నీటితో మొక్కజొన్న, జొన్న పైరును కాపాడుకునేందుకు రైతులు ఆయిల్ ఇంజన్ల ద్వారా నీటి తడుగలు ఇస్తున్నారు. మార్టూరు మండలంలోని ద్రోణా దల, బొబ్బేపల్లి, నాగరాజుపల్లి, రాజు గారిపా లెం, తాటివారిపాలెం, కొల్లపూడి, బొల్లాపల్లి తదితర గ్రామాల్లో మొక్కజొన్న కన్నా ఎక్కువగా ఖరీఫ్ పంటగా మినుము సాగు చేశారు. బోరు బావులు, వాగులు నీరు అందుబాటులో ఉన్న రైతులు ఈపాటికే నీటి తడలు ఇస్తుండగా గత నాలుగైదు రోజులుగా ఆ ప్రాంతంలో కోటపాడు మేజర్ కింద ప్రవహిస్తున్న సాగర్ నీటితో మినుముకు రైతులు నీటి తడులు ఇచ్చి పంట ఎండిపోకుండా కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. కొంత మంది రైతులు వర్షం పడిందని, వాన కోసం ఎదురు చూస్తూ ఆలోచిస్తూ ఉన్నారు. వారు కూడా రెండు, మూడు రోజులు చూసి వర్షం పడకపోతే నీటిని పెట్టేందుకు సిద్ధమవుతున్నారు.

బాధ్యతలు స్వీకరించిన పోలీసు అధికారులు

బాధ్యతలు చేపట్టిన సీఐ ఆంజనేయులు

ప్రజాశక్తి - వేమూరు

సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా పివి ఆంజనేయులు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన పల్నాడు జిల్లా పిడుగురాళ్ల రూరల్, పట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా గతంలో పని చేశారు. బదిలీపై వచ్చిన ఆయన బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ఎలాంటి అసాంఘిక ఘటనలకు పాల్పడిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. లా అండ్ ఆర్డర్ అమలకు సర్కిల్ పరిధిలోని సిబ్బంది సహకారంతో ప్రశాంతమైన వాతావణాన్ని కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థ అమలు చేసి ప్రజలకు పోలీసులు పట్ల నమ్మకాన్ని కలిగించే విధంగా పనిచేస్తామని వివరించారు.

నిజాంపట్నం : అడవులదీవి నూతన ఎస్ఐగా వి రవిశంకరరెడ్డి బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని చెప్పారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాల కట్టడికి నిరంతరం ప్రత్యేక నిఘా ఉంచుతామని తెలిపారు. అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనకు స్టేషన్ సిబ్బంది, పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పర్చూరు : నూతన ఎస్ఐగా జె మాల్యాద్రి నియమితులయ్యారు. నెల్లూరు జిల్లా నుండి బదిలీపై వచ్చిన ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎలాంటి వివాదులు జరగకుండ శాంతి భద్రతలు కాపాడతానని అన్నారు. ఆయనకు పోలీసు సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన రమేష్ చిన్నగంజాం ఎస్ఐగా బదిలీపై వెళ్లారు.

అడవులదీవి ఎస్ఐగా రవిశంకర్‌రెడ్డి

బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ మాల్యాద్రి

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి - అద్దంకి

హైకోర్టు ఆదేశాల మేరకు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కాకానిపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. రాజ్యాంగం ఆవశ్యకత, రాజ్యాంగంలో పొందు పర్చిన ప్రాథమిక హక్కులు, ప్రాథమిక బాధ్యతలను న్యాయవాదులు షేక్ మహమ్మద్ రఫీ, టి అనూష, గరికపాటి ఉదయ శంకర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంచుకోవాలని అన్నారు. మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ఆలోచన దృక్పథాన్ని పెంచుకోవాలని తెలిపారు. రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛ, సమానత్వం, ఉచిత న్యాయ సహాయం, విద్యార్థులకు ఉచిత ప్రాథమిక నిర్బంధ విద్య, ఫోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, బాల్య వివాహ నిరోధక చట్టం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గురవయ్య, పాలడుగు నాగేశ్వరరావు, జాగర్లమూడి విష్ణు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న న్యాయవాది షేక్ మహ్మద్ రఫి

అవగాహనతోనే హెచ్ఐవి నిర్మూలన

ప్రజాశక్తి - అద్దంకి

హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న వైద్య సేవలపై స్థానిక ప్రకాశం ప్రభుత్వం జూనియర్ కాలేజీలో హెల్ప్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ అధ్యక్షతన హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణ మండలి, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి సమూలన నిర్మూలన లక్ష్యంతో రూపొందించిన "మీకు తెలుసా? ఐఇసి అవగాహన సదస్సులో ఎస్ఐ సిహెచ్ ప్రవీణ మాట్లాడారు. హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణకు అందరు కృషి చేయాలని అన్నారు. హెచ్ఐవి బాధితులకు అందిస్తున్న వైద్య సేవలను పూర్తిగా వివరించాలనే ఉద్దేశంతో ఇలాంటి సదస్సులు ఏర్పాటు చేయడం మంచి పరిణామమని అన్నారు. హెచ్ఐవి, ఎయిడ్స్ నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఎనిమిది వారాల అవగాహన కార్యక్రమాల్లో భాగంగా హెచ్ఐవి సంక్రమించే ప్రమాదం, హెచ్ఐవి బాధితులకు ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న వైద్య సేవలు వివరిస్తున్నట్లు తెలిపారు. కాలేజీ ప్రిన్సిపాల్ రాజేశ్వరి మాట్లాడుతూ తాము చెప్పే సూచనలు, సలహాలను నివాస ప్రాంతంలోని ప్రతి ఇంటికి చేరవేయడం ద్వారా హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణ, నిర్మూలించ వచ్చని అన్నారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ కె డేవిడ్ రాజు, ప్రాజెక్టు డైరెక్టర్ బివి సాగర్, ఓఆర్‌డబ్ల్యు కరుణ, శ్రావణి, పిఈ మల్లేశ్వరి, పార్వతి పాల్గొన్నారు.

బైకును ఢీ కొట్టిన కారు

ప్రజాశక్తి - పంగులూరు

బైకుపై వెళుతున్న వ్యక్తిని వెనక వైపు వస్తున్న కారు ఢీ కొనడంతో బైక్ నడుపుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని జాగర్లమూడి వారిపాలెంలో జాతీయ రహదారి ఫ్లై ఓవర్‌పై మంగళవారం అర్ధరాత్రి ప్రమాదం జరిగింది. ఇంకొల్లు మండలం నక్కలపాలెం గ్రామానికి చెందిన మద్దిరాల సురేష్ గుళ్ళపల్లి గ్రోత్ సెంటర్‌లో పనిచేస్తున్నాడు. ఎప్పటిలాగే మంగళవారం రాత్రి పని ముగించుకుని బైకుపై వెళుతున్నాడు. జాగర్లమూడి వారిపాలెం వద్ద జాతీయ రహదారి ఫ్లై ఓవర్‌పైకి వచ్చిన సమయంలో వెనుక వైపు ఒంగోలు నుంచి చిలకలూరిపేట వెళుతున్న కారు బైకులు ఢీకొంది. ప్రమాదంలో సురేష్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. మార్టూరు మండలం బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద హైవే మొబైల్ సిబ్బంది సమాచారం మేరకు బైకును ఢీకొని వెళుతున్న కారును అదుపులోకి తీసుకున్నారు. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని రేణింగవరం పోలీసు స్టేషన్‌కు తరలించారు. క్షతగాత్రున్ని అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. రేణింగవరం ఎస్ఐ వినోద్ బాబు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ స్వాధీనం

ప్రజాశక్తి - కారంచేడు

ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్వాదీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకట్రావు తెలిపారు. చీరాల నుండి కారంచేడుకు ట్రాక్టర్లో ఇసుకను తరలిస్తుండగా ట్రాక్టర్‌ను ఆపి ఇసుక తరలింపుకు అనుమతి పత్రాలు పరిశీలించారు. ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తుండటంతో ట్రాక్టర్‌ను సీజ్‌చేసి డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా మరో విద్యుత్ ఉద్యమం

అమరవీరులకు నివాళి అర్పిస్తున్న మజుందార్ తదితరులు

విద్యుత్ అమరులకు నివాళి అర్పిస్తున్న సిపిఎం మణిలాల్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బషీరాబాద్ కాల్పుల్లో 2000 సంవత్సరంలో చనిపోయిన విద్యుత్ అమరవీరులకు సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్‌లో బుధవారం నివాళులర్పించారు. విద్యుత్ పోరులో మరణించి 24 సంవత్సరాలు ఆయన సందర్భంగా అమరవీరుల ఫోటో కు సిఐటియు నాయకులు నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ ఆరోజు చంద్రబాబు ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించి ప్రజలపై కాల్పులు జరపడంతో ముగ్గురు చనిపోయారని అన్నారు. ప్రపంచ బ్యాంకు షరతులకు లొంగి విద్యుత్ ఛార్జీలు పెంపుకు వ్యతిరేకంగా మహా ఉద్యమం ఆనాడు జరిగిందన్నారు. నేడు ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు షరుతులకు అనుగుణంగా స్మార్ట్ మీటర్లు బిగించడానికి రంగం సిద్ధం చేసిందని, దీన్ని తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. స్మార్ట్ మీటర్ల వల్ల వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు కోల్పోయే పరిస్థితి వస్తుందని అన్నారు. వినియోగదారులు కూడా ముందుగా రీఛార్జ్ చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఆ అమరవీరుల త్యాగాలతో విద్యుత్తు స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో పోరాటం చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బుచ్చిరాజు, కిషోర్ పాల్గొన్నారు.

రేపల్లె : విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకిస్తూ ప్రజలు పోరాటంలోకి రావాలని సీపీఎం పట్టణ కార్యదర్శి సీహెచ్ మణిలాల్ కోరారు. తొలుత విద్యుత్ అమరవీరులు సత్తెనపల్లి రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి చిత్రపటాలకు పూలమాలతో నివాళులు అర్పించారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో నూతన విద్యుత్ పాలసీలో బాగంగా ఆ విధానాలను నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేయాలనుకోవడం వల్ల ప్రజలమీద పెద్ద మొత్తంలో భారం పడుతుందని అన్నారు. బషీర్భాగ్ విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ ఛార్జీల భారాలపై మరో ఉద్యమానికి సిద్ధమవుదామని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై కిషోర్, కెవి లక్ష్మణరావు, జె ధర్మరాజు, డి శ్రీనివాసరావు, యు రామకృష్ణ, ఎం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు తెలుగు బాషా దినోత్సవం

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

తెలుగు కవి గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషకు ఆయన చేసిన సేవలను గౌరవిస్తూ ప్రతిఏటా ఆగష్టు 29న తెలుగు భాషా దినోత్సవంగా ప్రకటించారు. దేశంలో 22 అధికారిక గుర్తింపు కలిగిన భాషల్లో ఒకటిగా వెలుగొందుతున్న తెలుగు భాషకు మూలం ద్రావిడ భాష. ఆంధ్రప్రదేశ్ అధికారిక భాష చట్టం ద్వారా 1966లో తెలుగును రాష్ట్ర అధికారిక భాషగా ప్రభుత్వం ప్రకటించింది. తెలుగు రాష్ట్రాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతమైన యానాంలోను తెలుగును అధికారిక భాషగా గుర్తించారు. ఇక 2008 లో కన్నడతో పాటు తెలుగును ప్రాచీన భాషగా గుర్తించారు. హిందీ, బెంగాలీ భాషల తర్వాత దేశంలో అత్యధికులు మాట్లాడుకునే భాష తెలుగు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల్లోనూ పెద్ద సంఖ్యలో తెలుగు మాట్లాడేవారు ఉన్నారు. కవి గిడుగు రామ్మూర్తి ఏ ఉద్దేశంతో పోరాటం చేశారో ఆ ఉద్దేశం మాత్రం నెరవేరడం లేదు. తెలుగు భాష కనుమరుగైపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి తెలుగువాడిపై ఉంది. అయితే ఈ మధ్యన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఘనంగా తెలుగు భాష దినోత్సవాన్ని జరుపుకోవాలని నిర్ణయం తీసుకోవడం విశేషం. పాఠశాలల్లోనూ సజీవంగా ఉంచేందుకు ప్రయత్నాలు కొనసాగుతు న్నాయి. ఈ సందర్భంగా వేమన, సుమతీ శతకాలు వంటి పద్యాలు, కవితలు, వ్యాసరచన, వక్తత్వపు పోటీ లు, నత్య పోటీలు నిర్వహించి ప్రోత్సాహకాలు అందించి విద్యార్థులకు తెలుగు భాషపై మమకారం పెంచే విధంగా ప్రభుత్వాలు కషి చేస్తున్నాయి. మాతభాషతో అనుసంధానమైతే మన సంస్కతి, విలువలు, సంప్ర దాయాలతో మంచి బంధం ఏర్పడుతుంది. దేశంలోని వారసత్వ భాషల్లో తెలుగు కూడా ఒకటిగా ఉంది. తెలుగు భాషను బతికించుకునేందు కోసం రాష్ట్రప్ర భుత్వం చిత్తశుద్ధితో కృషి చేయవలసిఉంది. తెలుగు భాషాభివృద్ధి కోసం పాఠశాలలు, కళాశాలల విద్యార్థు లను భాషతో నిమగ్నం చేయడానికి కవితా పఠనాలు, సాంస్కతిక ప్రదర్శనలను నిర్వహించాలి. రాష్ట్రప్రభుత్వం తెలుగుభాషలో ఉత్తర్వులు విడుదల చేయాలి. తెలుగు గొప్ప చరిత్ర గురించి యువ తరాలకు అవగాహన కల్పించాలి.

వలసలు నివారించాలి..

- నిరుపేదలకు ఉపాధి కల్పించాలి
- కలెక్టర్ జె.వెంకట మురళి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కరవలసలు నివారిస్తూ.. ఉపాధి హామీ చట్టం ద్వారా నిరుపేదలకు అధికారులు ఉపాధి కల్పించాలని కలెక్టర్ జె.వెంకటమురళి ఆదేశించారు. ఉపాధి హామీ చట్టం అమలు తీరుపై ఎంపీడీవోలు, డ్వామా అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని విసి హాలులో ఆయన సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టంలో దొంగ మస్టర్లకు అవకాశం లేకుండా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని తెలిపారు. దొంగ మస్టర్లతో తప్పులు చేయడం, ఇష్టానుసారంగా పనిచేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇలాంటి పరిస్థితులు మండలాలలో ఏర్పడకుండా ప్రక్షాళన చేపట్టాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధన దిశగా అధికారులు పనిచేయాలన్నారు. ప్రస్తుతం 33 రోజులు పని దినాలు కల్పిస్తుండగా, కనీసం వందరోజులు పనిదినాలు కల్పించడమే అధికారులకు లక్ష్యం కావాలన్నారు. గ్రామాలలో ఉపాధి హామీ పథకం పనులు గుర్తింపు ప్రక్రియ శరవేగంగా చేపట్టాలన్నారు. గ్రామ సభలు నిర్వహించి అర్హులైన నిరుపేదలను గుర్తించాల న్నారు. జిల్లాలో 84 వేల మందికి జాబ్ కార్డులు ఇవ్వ డానికి అవసరత ఉందన్నారు. జాబ్ కార్డులు ఇచ్చే ప్రక్రియ జిల్లా వ్యాప్తంగా 15 రోజుల్లో పూర్తి చేయాల న్నారు. జిల్లాలో 4,440 ఎకరాలలో ఉద్యాన పంటలు వేయాలని లక్ష్యంగా ఉందన్నారు. రహదారి వెంట 50 కిలోమీటర్ల మేర మొక్కలు నాటాలని, పంట కాల్వల వెంట 60 కిలోమీటర్ల మేర మొక్కలు నాటాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం 13.5 కిలోమీటర్ల వరకు మాత్రమే మొక్కలు నాటడంపై అసంతప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలలో కనీసం 25 ఎకరాలలో మొక్కలు నాటాలని లక్ష్యం కాగా ఒక్క మొక్క నాటకపోవడంపై ఆరా తీశారు. 775 మినీ గోకులాల షెడ్లు నిర్మించాలని లక్ష్యం సాధించకపోవడంపై అధికారులను ఆయన ప్రశ్నించారు. 5,700 ఇంకుడు గుంతలు తీయాలని లక్ష్యాలు నిర్దేశించగా పురోగతి సాధించాలని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో బాపట్ల జిల్లాలో 54 లక్షల పని దినాలు కల్పించాలని లక్ష్యాలు నిర్దేశించినట్లు తెలిపారు. ఇందుకుగాను రూ.222.81 కోట్ల నిధులు వెచ్చించాలని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రస్తుతం జిల్లాలో 4.68 లక్షల మందికి జాబ్ కార్డులు ఉన్నాయని, మరో 84 వేల మందికి జాబ్ కార్డులు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఎస్టీలు ఉన్న ప్రాంతాలలో ఉపాధి పనులు గుర్తించి తక్షణం ప్రారంభించాలని ఆయన ఆదేశించారు. ఉపాధి హామీ పనుల పురోగతి సాధనకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. సమావేశంలో డ్వామా పీడీ రాజేష్, గృహ నిర్మాణ శాఖ పీడీ ప్రసాద్, డిఆర్‌డిఎ పీడీ వై.పిచ్చిరెడ్డి, ఎంపీడీవోలు, ఏపీఓలు పాల్గొన్నారు.

రికార్డుల పరిశీలనకు ప్రత్యేక శిక్షణ

శిక్షణ ఇస్తున్న డిఎల్‌పిఒ మంగాపురనాథ్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భట్టిప్రోలు పంచాయతీలో 2019 నుండి 2024 వరకు అక్రమాలు చోటుచేసు కున్నాయని ఉన్నతాధికా రులకు అందిన ఫిర్యాదు మేరకు డిఎల్పిఒ నరసింహారావు ఇటీవల రికార్డులను స్వాధీనం చేసుకుని ఎంపిడిఒ కార్యాలయంలో ఈఒపిఆర్‌డి ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూము లో భద్రపరిచారు. ఈ రికార్డులను సమగ్రంగా పరిశీలిం చేందుకు పంచాయతీ కమిషనర్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింది. ఐదు టీములను రికార్డుల పరిశీలనకు ఏర్పాటు చేశారు. కమిషనరేట్‌లో డిఎల్‌పిఒగా పనిచేస్తు న్న ఎ మంగాపురనాథ్ ప్రత్యేక బృంధాలకు బుధవారం శిక్షణ ఇచ్చారు. రికార్డులను ఏ విధంగా పరిశీలించాలనే అంశంపై వివరించారు. వాటిని ఎప్పటికప్పుడు కంప్యూట ర్‌లో నమోదు చేసుకునే విధానంపై అవగాహన కల్పిం చారు. ప్రతి సంవత్సరానికి సంబంధించిన రికార్డులను ఒకరోజు ఆయా బృందాలు పరిశీలన చేపట్టిన అనంతరం దానిని తిరిగి స్ట్రాంగ్ రూములో భద్రపర్చాల్సి ఉందన్నా రు. ఆ విధంగా ఐదు రోజులపాటు ఐదేళ్లకు సంబంధిం చిన రికార్డులను పరిశీలన చేస్తారని తెలిపారు. ఏ రోజుకు ఆ రోజు భద్రపరిచిన అనంతరం వచ్చేనెల ఐదు లేదా ఆరు తారీకుల్లో పంచాయతీ కమిషనర్ నాగార్జున సాగర్ విచ్చేసి వాటిని మరోమారు పరిశీలిస్తారని తెలిపారు. ఏవైనా అవకతవకలు జరిగి ఉంటే దానిపై తదుపరి చర్య లు తీసుకుంటారని తెలిపారు. గురువారం నుండి రికార్డు ల పరిశీలన చేపట్టనున్నట్లు తెలిపారు. ఆ సమయంలో పాలకవర్గ సభ్యులు, రాజకీయ పార్టీల నాయకులకు అనుమతి ఉండదన్నారు. కార్యదర్శులుగా పనిచేసేవారిని నియమించి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో రేపల్లె డిఎల్‌పిఒ జి నరసింహారావు, ఈఒ పిఆర్‌డి ఊహారాణి పాల్గొన్నారు.

రిసార్టును ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ కొండయ్య

బి2 రిసార్ట్‌ను ప్రారంభించిన కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

రామాపురం సముద్ర తీరంలో జాలాది కృష్ణమూర్తి నూతనంగా నిర్మించిన బి2 బీచ్ రిసార్ట్స్ ను ఎంఎల్‌ఎ కొండయ్య బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటక రంగం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని అన్నారు. తీరంలో నూతనంగా రిసార్టులు నిర్మించడం వల్ల పర్యాటకులకు సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. ఆయన వెంట యువ నాయకులు గౌరీ అమర్నాద్, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పేరాల సొసైటీ బిల్డింగ్ వద్ద రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక, దైవిక వస్తు నిలయంను ఎంఎల్‌ఎ కొండయ్య బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి అలా అనిల్ కుమార్, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ లక్ష్మీ పాల్గొన్నారు.

చేపల చెరువు వేలం

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని వెల్లలచెరువు పంచాయతీ కార్యాలయంలో గ్రామానికి చెందిన ఊర చెరువుకు సంబంధించి చేపల వేలం పాట బుధవారం నిర్వహించారు. రెండేళ్ల పాటు చేపలు పెంచి పట్టుకొనుటకు వేలం నిర్వహించారు. వేలం పాటలో అడుసుమల్లి శ్రీరామమూర్తి రూ.36.50లక్షలకు పాట దక్కించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచి షేక్ సైదాబి, ఉప సర్పంచి కంచేటి భాస్కర్, ఈఓఆర్‌డి శివరామకృష్ణ ప్రసాద్, కార్యదర్శి పూర్ణచంద్రరావు, ఆలూరి శ్రీనివాసరావు, అడుసుమల్లి మహేంద్ర పాల్గొన్నారు.

వాహనదారులు హెల్మెట్ ధరించాలి

ప్రజాశక్తి - చీరాల

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్ఐ శివకుమార్ అన్నారు. వాహన దారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. ఎస్పీ తుషార్ డుడి ఆదేశాల మేరకు రూరల్ సిఐ నిమ్మగడ్డ సత్యనారాయణతో కలసి వాడరేవు, బైపాస్ ప్రధాన రహదారుల్లో బుధవారం వాహనాన తనిఖీలు చేశారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యం చేరాలని కోరారు.

మంత్రి సోదరున్ని కలిసిన సిఐ సురేష్‌బాబు

రూరల్ సీఐగా సురేష్‌బాబు

ప్రజాశక్తి - రేపల్లె

రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా బి సురేష్ బాబు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు విధులు నిర్వహిస్తున్న మల్లికార్జునరావు పట్టణ సిఐగా బదిలీ కావడంతో ఆయన స్థానంలో సురేష్ బాబు నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. అనంతరం మంత్రి సత్య ప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్‌ను కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

ఎమ్మెల్సీ పదవికి సునీత రాజీనామా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

శాసనమండలి సభ్యురాలు పోతుల సునీత బుధవారం తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను మండలి కార్యదర్శికి అందజేశారు. వైసిపికి కూడా రాజీనామా చేస్తూ.. రాజీనామా పత్రాన్ని పార్టీ అధినేత జగన్‌కు పంపారు. తన భవిష్యత్తు రాజకీయ కార్యాచరణను త్వరలోనే ప్రకటిస్తానని ఆమె చెప్పారు. 2014 ఎన్నికల్లో అప్పటి ప్రకాశం జిల్లా చీరాల నియోజకవర్గం నుంచి టిడిపి తరపున పోటీ చేసిన సునీత ఓడిపోయారు. రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావడంతో చీరాల టీడీపీ ఇన్‌ఛార్జిగా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి 2017లో ఎమ్మెల్యేల కోటాలో టీడీపీ తరపున ఎమ్మెల్సీగా పార్టీ అధినేత చంద్రబాబు అవకాశం ఇచ్చారు. 2019లో రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి రావడంతో శాసన మండలిలో పాలనా వికేంద్రీకరణ, సీఆర్‌డీఏ రద్దు బిల్లులపై జరిగిన ఓటింగ్‌లో టీడీపీ విప్‌కు వ్యతిరేకంగా ఓటు వేసి వైసిపికి మద్దతు తెలిపారు. 2020 జనవరిలో తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి వైసిపిలో చేరి 2020 అక్టోబర్‌లో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. అనంతరం శాసనమండలికి 2021 మార్చిలో జరిగిన ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసి ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి మార్చి 2023లో జరిగిన ఎన్నికల్లో వైసిపి అధినేత జగన్ మరోసారి అవకాశం ఇవ్వడంతో ఎమ్మెల్యే కోటా నుండి వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోతుల సునీత గెలుపొందారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసిపి అధికారాన్ని కోల్పోవడంతో వైసిపి ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి పోతుల సునీత రాజీనామా చేశారు. గతంలో టీడీపీ లోంచి వైసీపీలో చేరిన సునీత ఇప్పుడు వైసిపిని వీడేందుకు సిద్ధమయ్యారు.

వైసిపికి కూడా..

పోతుల సునీత దారెటు?

ఎమ్మెల్సీ పదవితో పాటు వైసిపి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన పోతుల సునీత ఏ పార్టీలో చేరబోతున్నారనే విషయమై పలు కథనాలు సామాజిక మాధ్యమాల్లో వస్తున్నాయి. గతంలో టీడీపీ నుంచి వైసీపీలోకి చేరిన సునీత మళ్లీ టిడిపి లోకి వస్తారా..? అనే విషయమై పలు రకాల చర్చలు జరుగుతున్నాయి. గడిచిన నాలుగేళ్ల కాలంలో టిడిపి అధినేత చంద్రబాబు, ఆ పార్టీ నేతలను పోతుల సునీత తిట్టినతిట్టు తిట్టకుండా తిట్టారు. ఎక్కడ విలేకరుల సమావేశం పెట్టినా టిడిపి నేతలే టార్గెట్‌గా వారిని దుయ్యబట్టారు. ఇలాంటి నేపథ్యంలో టిడిపి వారు సునీతను పార్టీలో చేర్చుకుంటారా.? అనే విషయమై సందేహాలున్నాయి. ఇలాంటి కారణాలతో ఆమె త్వరలోనే బీజేపీలో చేరుతారని తెలుస్తోంది. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉండటం, రాష్ట్ర ప్రభుత్వంలో కూడా బిజెపి భాగస్వామ్యం కావడంతో తమ రాజకీయ ప్రయోజనాలు నెరవేరుతాయన్నది సునీత భావనగా వెల్లడవుతోంది. రాష్ట్ర బిజెపి నేతలు కూడా ఇతర పార్టీల నుంచి చేరికలను ప్రోత్సాహిస్తూ తాము రాష్ట్రంలో బలపడాలన్న భావనతో ఉన్న క్రమంలో పోతుల దంపతులను బిజెపిలో చేర్చుకునేందుకు సుముఖంగానే ఉంటారని తెలుస్తోంది. పోతుల సునీత ఏ రాజకీయ పార్టీలోకి వెళ్తారనే విషయమై త్వరలోనే స్పష్టత వస్తుందని భావిస్తున్నారు.

వైసిపిని వీడనున్న ఎంపీ మోపిదేవి.?

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వైసిపి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ పార్టీని వీడనున్నారు. వైసిపి అధినేత జగన్‌కు సన్నిహితుడు అయిన మోపిదేవి గత ఎన్నికల ముందు నుంచి పార్టీ అధినేతపై అసంతృప్తితో ఉన్నారు. గత ఎన్నికల్లో రేపల్లే అసెంబ్లీ నుంచి పోటీకి అన్ని ఏర్పాట్లు చేసుకున్న మోపిదేవికి పార్టీ టిక్కెట్ నిరాకరించిన జగన్ ఈ స్థానం నుంచి చెరుకుపల్లికి చెందిన డాక్టర్ ఈపూరు గణేష్‌ను పార్టీ అభ్యర్థిగా ప్రకటించారు. తనకు టిక్కెట్ ఇవ్వకపోయినా అధినేత సూచనల ప్రకారం గణేష్ గెలుపు కోసం మోపిదేవి తన వంతు కృషి చేశారు. అయినప్పటికీ వైసిపి అభ్యర్థి ఓడిపోయారు. అప్పటి నుంచి మౌనంగా ఉన్న మోపిదేవి తన రాజకీయ భవిష్యత్ కోసం పార్టీ మారాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. బుధవారం డిల్లీ వెళ్లిన మోపిదేవి అక్కడ తన రాజ్యసభ సభ్యత్వానికి గురువారం రాజీనామా చేయడంతో పాటు, పార్టీకి కూడా రాజీనామా చేస్తూ.. పార్టీ అధినేతకు లేఖ పంపుతారని తెలుస్తోంది. అనంతరం టిడిపి అధినేత చంద్రబాబు సమక్షంలో మరికొందరితో కలిసి పార్టీలో చేరనున్నట్లు సమాచారం.



రాజీ లేని పోరాటాలే

అమరవీరులకు నిజమైన నివాళి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వై.సిద్ధయ్య

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలే అమరవీరులకు ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వై.సిద్ధయ్య పేర్కొన్నారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవం బుధవారం ఒంగోలులోని సుందరయ్య భవనంలో జరిగింది. తొలుత అమరవీరుల చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య పూలమాల వేసి.. నివాళులర్పించారు. ఈ సందర్భంగా వై.సిద్ధయ్య మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా బషీర్‌బాగ్‌లో జరిగిన పోరాటంలో ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం ఉద్యమకారులపై పాశవికంగా కాల్పులు జరిపి రామకష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిలను బలిగొందన్నారు. ఆ ఉద్యమ ఫలితంగా కొన్ని సంవత్సరాల పాటు ప్రభుత్వాలు విద్యుత్ ఛార్జీల జోలికి వెళ్లలేదన్నారు. ఆ పోరాటం తర్వాత ప్రపంచ బ్యాంకు సంస్కరణల వేగం తగ్గిందన్నారు. ఈ 24 ఏళ్ల కాలంలో కేంద్రం, రాష్ట్రంలోని వివిధ పార్టీల ప్రభుత్వాలు చాప కింద నీరు లాగా విద్యుత్ రంగంలో ప్రమాదకర విధానాలను అమలు చేస్తున్నాయని విమర్శించారు. ఈ సంస్కరణలతో ప్రజలకు చౌకైన, నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తు అందుతుందని పాలకులు నమ్మబలికారన్నారు. ఈ కాలంలో విద్యుత్ భారాలు మరింత పెరిగాయని, ఈ భారాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ విద్యుత్ బిల్లులు కట్టలేక ప్రజలు అల్లాడిపోతున్నారని, కూలి చేసి పేదలు సంపాదించినదంతా విద్యుత్ ఛార్జీల పేరుతో ప్రభుత్వం లాగేసుకుంటుందన్నారు. నేడు అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చారన్నారు. ఈ హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రజలపై విద్యుత్తు భారాలు మోపితే మాత్రం సహించేది లేదని, మళ్లీ పోరాటాలు నిర్మిస్తామని తెలిపారు. నివాళి కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు షేక్ మాబు, కంకణాల ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు జి.రమేష్, కాలం సుబ్బారావు, బంకా సుబ్బారావు, కంకణాల రమాదేవి, వి.బాలకోటయ్య, నగర కమిటీ సభ్యులు తంబి శ్రీనివాసులు, ఎస్‌డి హుస్సేన్, టి మహేష్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అమరవీరులకు నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

రాష్ట్రస్థాయి సమావేశాలు జయప్రదం చేయండి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర స్థాయి విస్తత సమావేశాలు గురు శుక్రవారాల్లో ఒంగోలులోని కాపు కళ్యాణ మండపంలో జరుగుతున్నాయని, వీటిలో సంఘ సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక సుందరయ్య భవన్‌లో బుధవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాలకు రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి 200 మంది పైగా ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ విజయ రాఘవన్ బి వెంకట్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లాలో తవనం చెంచయ్య, మాదాల నారాయణస్వామి, గుజ్జుల ఎలమందారెడ్డి, పమిడి కోటయ్య, జక్కా వెంకయ్య వంటి ఉద్దండులు వ్యవసాయ కార్మికుల ఉద్యమాన్ని నిర్మించారన్నారు. వారి అడుగుజాడల్లో ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు సమావేశాలు దోహదపడతాయని ఆకాంక్షించారు. 29న ఉదయం 10 గంటలకు జండా ఆవిష్కరణతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని జాతీయ అధ్యక్షులు, మాజీ ఎంపీ ఏ. విజయ రాఘవన్ ప్రారంభ ఉపన్యాసం చేస్తారన్నారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వి.వెంకటేశ్వర్లు